మల్లారెడ్డి పల్లి గ్రామంలో పల్లె ప్రకృతి మనం చెట్లు నరికివేత...
➢ మిగతా 2వ పేజిలో..

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

ఆన్లైన్ బెట్టింగ్ లో రెండు కోట్లు అప్పులు చేసి సాగర్ కాలువ లో దూకి యువకుడు ఆత్మహత్య
➢ మిగతా 2వ పేజిలో..

సూర్యాపేట | మంగళవారం | 20-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 177 | పేజీలు: 4 | వెల: రూ.1/-

దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ

- స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం
- క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహక శిక్షణ ఇవ్వాలి
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్19((నిజం చెపుతాం న్యూస్)

దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ఉండాలని, అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు. మన దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి, క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చి దిద్దాలని, అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు కచ్చితంగా ఉండాల్సిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాలన్నారు. ÷రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు, అకాడమీలు, క్రీడా శిక్షణ సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మన దేశ క్రీడాకారులు ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత శిక్షణ ద్వారా పతకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. యూనివర్సిటీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు, ఆహారంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ÷న్నతనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలు, వారికి ఏ క్రీడలపై మక్కువ ఉందో ఉపాధ్యాయులు గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. అటువంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలల్లో విద్యా బోధనతో ఉంటుందని అయితే క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, విద్యార్థులకు అక్కడ వారికి నచ్చిన క్రీడల్లో శిక్షణ ఇచ్చి, ప్రతిభ ఆధారంగా వారికి స్పోర్ట్స్ యూనివర్సిటీలో వసతి కల్పించి మరింత పదును తేలేలా శిక్షణ ఇప్పించాలన్నారు.. హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశా క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా ఉండాలని, అందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇటీవల ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు, క్రీడాకారుల వివరాలను సేకరించి, ఆయా క్రీడాకారులు పతకాల సాధనకు శ్రమించిన తీరు, ఆయా దేశాలు వారిని ప్రోత్సహించిన తీరు, వారికి ఇచ్చిన శిక్షణ, ప్రోత్సాహం తదితరాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

రూ.5వేల కోట్లతో 120 గురుకుల పాఠశాల భవనాలు

- స్థలాల ఎంపి..డిజైన్లు పూర్తి చేయాలి
- అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,ఆగస్ట్19((నిజం చెపుతాం న్యూస్)

: తెలంగాణ వ్యాప్తంగా ఈ ఏడాది రూ.5వేల కోట్లతో 30 ప్రాంతాల్లో 120 గురుకుల పాఠశాల భవనాలు నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సమీకృత గురుకుల సముదాయాల కోసం నియోజకవర్గాల్లో స్థలాలు, డిజైన్ల ఎంపిక వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. గురుకులాల ఏర్పాటుకు గ్రామీణ ప్రాంతాల్లో 15 నుంచి 25 ఎకరాలు, పట్టణాల్లో 10 నుంచి 15 ఎకరాల భూమి సేకరించాలన్నారు. గురుకులాల్లో అవసరమైన సదుపాయాలపై ఈ నెల 29లోగా నివేదిక సమర్పించాలని విద్యాశాఖను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపై డిప్యూటీ సీఎం భట్టి సానుకూలంగా స్పందించారు. పెండింగులో స్కాలర్‌షిప్ బకాయిల జాబితా ఇవ్వాలని అధికారులకు తెలిపారు. నిర్ణీత గడువులోగా ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారులదేనని చెప్పారు.

శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు అవకాశం

- బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో చంద్రబాబు భేటీ

చిత్తూరు,ఆగస్ట్19 నిజం చెపుతాం న్యూస్)

శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ అవకాశం ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ పరిశ్రమలు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం చాలా గొప్ప విషయం అని చంద్రబాబు తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

కెటిఆర్‌తో శ్రీలంక మంత్రి భేటీ

బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధిపై అభినందనలు

హైదరాబాద్,ఆగస్ట్19((నిజం చెపుతాం న్యూస్)

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ని శ్రీలంక మంత్రి సదాశివం వియలేంద్రన్ ఆయన నివాసంలో కలిశారు. బిఆర్ఎస్ సర్కార్ హయాంలో రాష్ట్రాభివృద్ధిపై కెటిఆర్‌ను ఆయన అభినందించారు. బిఆర్ఎస్ పనితీరు తమకు స్ఫూర్తిగా నిలిచిందని సదాశివం అన్నారు. 'మీ పాలన మాకు ఆదర్శం. బిఆర్ఎస్ పదేళ్లలో అనూహ్య ప్రగతి సాధించింది. గతంలో శ్రీలంక పార్లమెంట్‌లోనూ ఈ విషయాన్ని నేను ప్రస్తావించా. హైదరాబాద్ అభివృద్ధి సింగపూర్‌ను తలపించేలా ఉంది. మాజీ సిఎం కేసీఆర్, కెటిఆర్ తెలంగాణను పెట్టుబడులకు కేరాఫ్‌గా మార్చా రు. ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పెరుగుతుంటే, రాష్ట్రాన్ని అవకాశాల అక్షయపాత్రగా మార్చిన మీ తీరు మాకు స్ఫూర్తిదాయకం' అని సదాశివం వెల్లడించారు. సదాశివంతో సమావేశం అనంతరం కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆయన మాటలు బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం చేసిన పనులను గుర్తు చేశాయన్నారు. 'తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిపై ఆయన నాతో సుదీర్ఘంగా చర్చించారు. పదేళ్ల అత్యల్ప కాలంలో రాష్ట్రం ఇంతగా పురోగమించడంపై గర్వంగా ఉంది. హైదరాబాద్‌ను అవకాశాల హబ్‌గా మార్చడంలో మా కృషిని గుర్తించినందుకు మంత్రి సదాశివంకు కృతజ్ఞతలు. దశాబ్ద కాలంలో బిఆర్ఎస్ పాలన ఎంత అంకితభావంతో సాగిందో మంత్రి సదాశివం నాతో పంచుకున్నారు. బిఆర్ఎస్ సంపద సృష్టించడమే కాకుండా, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను ఆదుకున్న విషయాన్ని నేను ఆయనకి వివరించా'అని కెటిఆర్ తన పోస్ట్‌లో వెల్లడి చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు

- సిఎం రేవంత్‌కు రాఖీ కట్టిన సీతక్క తదితరులు
- మహిళలకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్19(నిజం చెపుతాం న్యూస్)

రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు ఘనంగా కొనసాగాయి. జూబ్లీహిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కతో పాటు పలువురు రాఖీ కట్టారు.రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సీతక్కతో పాటు ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ చైర్మన్లు బంద్రు శోభారాణి, నెరేళ్ల శారద, కాల్వ సుజాత, తదితరులు రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. తనకు రాఖీలు కట్టిన మహిళా నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాఖీ పండగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయం

క్యాబ్‌లో ప్రయాణించి సమస్యలు తెలుసుకున్న రాహుల్

న్యూఢిల్లీ,ఆగస్ట్19(నిజం చెపుతాం న్యూస్)

క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారుతోంది. రైడ్ బుక్ అయితేనే పని. లేదంటే లేదు.. తొలుత ఉబెర్, ఓలా ఇతర కంపెనీలు డ్రైవర్లకు మంచి కమీషన్ ఇచ్చేవి. తర్వాత కమీషన్లు తగ్గించాయి. రైడ్స్ ఆశించిన స్థాయిలో రావడం లేదు. మెట్రో పాలిటన్ సిటీలో కుటుంబాన్ని పోషించేంత ఆదాయం డ్రైవర్లు పొందడం లేదు. ఇదే విషయాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గుర్తు చేశారు. సోమవారం రాహుల్ గాంధీ ఉబెర్ క్యాబ్ బుక్ చేసుకొని ఢిల్లీలో ప్రయాణించారు. ఉత్తరప్రదేశ్ ఎటాహ్‌కు చెందిన డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయత్‌లో 11 నిమిషాల పాటు మాట్లాడారు. డ్రైవర్ తన సమస్యలను రాహుల్ గాంధీకి వివరించారు. ఆ వీడియోను రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు స్పష్టమైన విధానాలను రూపొందిస్తామని రాహుల్ గాంధీ వివరించారు. ఆ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఇండియా కూటమి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. 'తక్కువ ఆదాయం, ద్రవ్యోల్బణం వల్ల క్యాబ్ డ్రైవర్లు లాంటి చిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ఇది దేశంలోని కార్మికుల పరిస్థితికి అద్దం పడుతోంది. ఉబెర్ కారులో ప్రయాణించే సమయంలో డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్‌తో ఇదే విషయం మాట్లాడా. తర్వాత అతని కుటుంబాన్ని కలిశాను. క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షించా. డ్రైవర్లు అహో రాత్రులు కష్టపడతారు. డ్రైవర్లు ఎలాంటి పొందుపు చేయరు. కుటుంబ భవిష్యత్ కోసం ఏమి కూడబెట్టరు. క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన విధానాలు రూపొందించి న్యాయం చేస్తాయి అని' రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'డ్రైవర్లకు సామాజిక భద్రత ఉండటం లేదు. రైడ్స్ అంత ఈజీగా బుక్ కావడం లేదు. బుక్ అయిన తక్కువ కమీషన్ వస్తోంది. తక్కువ వేతనంతో జీవనం కొనసాగిస్తున్నాం. ఒకానొక సందర్భంలో సొంత ఊరికి వెళదామని అనుకున్నా. క్యాబ్ నడిపి ఢిల్లీలో జీవించడం కష్టమని తెలిసింది అని' క్యాబ్ డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్ రాహుల్ గాంధీకి వివరించారు.రాహుల్ గాంధీ రైడ్ ముగిసిన తర్వాత డ్రైవర్ పిల్లలకు బహుమతి అందజేశారు. ఆ మరుసటి రోజు క్యాబ్ డ్రైవర్ కుటుంబంతో రాహుల్ గాంధీ భోజనం కూడా చేశారు. క్యాడ్ డ్రైవర్ల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలు డ్రైవర్ల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలని అనుకుంటున్నాయి. ఆ విధానం దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరతాం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. డ్రైవర్ల జీవన ప్రమాణ స్థాయి పెంచేందుకు కృషి చేస్తామని రాహుల్ గాంధీ భరోసానిచ్చారు. ప్రతిపక్ష నేత హామీతో క్యాబ్ డ్రైవర్ల ఒకింత సంతోషంగా ఉన్నారు.

ఆన్లైన్ బెట్టింగ్ లో రెండు కోట్లు అప్పులు చేసి సాగర్ కాలువ లో దూకి యువకుడు ఆత్మహత్య

పెన్ పహాడ్ ఆగస్టు 19 నిజం చెపుతాం:

ఆన్లైన్ బెట్టింగులకు అలవాటపడి చెడు వ్యసనాలతో నిత్యం తిరుగుతూ రెండు కోట్లు అప్పులు చేసి అప్పుల బాధ భరించలేక మనస్థాపం చెంది బలన్ మరణానికి పాల్పడిన ఘటన సోమవారం ఒకటి వెలుగులోకి వచ్చినది పెన్ పహాడ్ ఎస్ ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం తడకమల్ల సాయికుమార్ తండ్రి సోమయ్య వయస్సు:28 సంవత్సరాలు గ్రామం నల్లగొండ చెందిన అతను నిత్యం ఆన్లైన్ బెట్టింగ్ ఆడుతూ రెండు కోట్లు అప్పులు చేసి అట్టి అప్పులు తీర్చలేక శనివారం.17.08.2024 రోజున ఆత్మహత్య సెల్ఫీ వీడియో చేసి హలియ చెక్ పోస్ట్ 14 మైలు సాగర్ లెఫ్ట్ కెనాల్ లో దూకి మరణించగా నీటి ప్రవాహానికి కొట్టుకుంటూ సోమవారం పెన్ పహాడ్ మండల పరిధిలో దోసపహాడ్ సాగర్ కాలువలో శవం అయి ఉన్నాడు. అతని అన్న సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు పెన్ పహాడ్ ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపినారు.

రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలి మాజీ జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య

పెన్ పహాడ్ ఆగస్టు 19 నిజం చెబుతాం:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని పెన్ పహాడ్ మాజీ జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో అధికారంలో వచ్చిన వెంటనే డిసెంబర్ 9 2023 రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి తప్పిందని గుర్తు చేశారు మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రెండవ విడతలో 1, 50, 000 వరకు మూడో విడతలు రెండు లక్షల రూపాయల వరకు మూడు విడుదలగా రుణమాఫీ చేస్తానని చెప్పి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు చాలామంది రైతులు రుణమాఫీ కాకపోవడంతో రోడ్ల పైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు ఆగస్టు 31 లోపు ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని ఆయన వారు అన్నారు.

అన్నాచెల్లెల అనుబంధమే.... రాఖీ పండుగ

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 19 నిజం చెప్పుతాం:

అన్నా చెల్లెల అనుబంధానికి అక్క తమ్ముడు అనురాగానికి ప్రత్యేకత రాఖీ పండుగని, రాఖీ రోజున మహిళలు వేకో జామ నిద్రలేచి తరంగి స్థానమాచరించి నూతన వస్త్రాలను ధరించి, కుంకుమ బొట్టు , స్వీట్స్ రాఖీని తీసుకొని తన యొక్క అన్న తమ్ముళ్లకు రాఖీ కట్టడం అనాదిగా జరుగుతుంది. సంవత్సరానికి ఒకసారి వచ్చే రాఖీ పండుగ సందర్భంగా తమ పుట్టింటికి వెళ్లి తమ అన్నదమ్ములకు రాఖీ కట్టుకొని స్వీట్స్ పంపిణీ చేసి తన కష్టసుఖాలను కుటుంబ సభ్యులకు తెలియపరుస్తూ అన్న దమ్ముల కుటుంబాలు ఆరోగ్యంగా అష్టైశ్వర్యాలతో సిద్ధించాలని కోరుకుంటూ రోజు మొత్తం సంతోషంగా గడుపుతారు. రాఖీ పండుగ సందర్భంగా పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ నాయకురాలు గార్లపాటి స్వర్ణ శ్రీమాతా అరవింద పాఠశాల ప్రిన్సిపాల్ దొంగరి గోవర్ధన్ కి రాఖి కట్టినారు. మండలంలో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు ఉద్యోగులు కార్మికులు కర్షకులు రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు.

అనంతారం గ్రామం లో వినూత్న రీతిలో వృక్షా బంధన్

పెన్ పహాడ్ మండలం ఆగస్టు 19 నిజం చెప్పుతాం:

అనంతారం గ్రామంలో సిజీఆర్ ఆదేశానుసారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో "వృక్షా బంధన్ "నిర్వహించారు. నేను చెట్టు కు రక్ష - చెట్టు మాకు రక్ష అంటూ నినాదాలు చేసుకుంటూ రాఖీ కట్టారు.పర్యావరణ రక్షణ పట్ల అవగాహన పెంచేందుకు చెట్టు కు రాఖీ కట్టి ప్రకృతి కి మనకు సంబంధం మొక్కల గురించి అవగాహన కలిపించి వాటి యొక్క ప్రాముఖ్యత గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమం లో సామాజిక కార్యకర్త మామిడి పరంధాములు,సిజీఆర్ జిల్లా భాద్యులు మామిడి శంకర్,సైదులు,నాగార్జున, గోవర్ధన్, శ్రీకాంత్, మహేష్,శ్రీను, నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు

ప్రత్యేక క పూజలు చేసిన మహిళలు, భక్తులు

బంగారు కంటాహారం అమ్మవారికి అలంకరించిన ఆలయ కమిటీ

సూర్యాపేట ఆగస్టు 19 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషిమాత జన్మదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున 108 కలశముఅభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మండ్లపల్లి బాలచంద్రుడు తరంగిణిలు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు కంఠ హారాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. సంతోషిమాతకు ఉద్యాపన వ్రతం, వడిబియ్యం, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని- వెన్నెల్లో పారాయనం, నామకరణ మహోత్సవం, పవలింపు సేవ కార్యక్రమాలు నిర్వహించి మూడు రోజులుగా జరుగుతున్న జన్మదిన వేడుకలను పరిసమాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, దేవాలయ కమిటీ సభ్యులు కొత్తా మల్లికార్జున్,పబ్బా ప్రకాశ రావు, దేవరశెట్టి సోమయ్య, యామ వెంకటేశ్వర్లు, బెలిదె అశోక్, గోపారపురాజు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవి దత్తు, సంతోష్, దేవాలయ సహాయఅర్చకులు భట్టారం వంశీకృష్ణశర్మ,కనక రత్నం దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కందగట్ల గ్రామా మరియు పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప శుభవార్త

ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వారి ఆధ్వర్యం లోఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట ఆగస్టు 19 నిజం చెపుతా%శీ% న్యూస్

రేపు అనగా తేదీ 20-08-2024 మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు కందగట్ల గ్రామంలో ఏఐసీసీ సభ్యులు శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సమక్షాన లయన్స్ క్లబ్ అఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి తరపున ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడును. కావున ప్రజలు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలరని మనవి.ఇట్టి క్యాంపు నందు ఉచిత కంటి చుక్కల మందులు, కళ్ల అద్దాలు మరియు అవసరమైన వారికి ఆపరేషన్ లు చేయబడును.గ్రామా పంచాయితీ కార్యాలయం, కందగట్ల. లయన్ కంటి ఆసుపత్రి సూర్యాపేట

అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి...

సూర్యాపేట్ ఆగస్టు 19 నిజం చెపుతాం న్యూస్

కలెక్టరేట్ సిబ్బంది బయోమెట్రిక్ లో హాజరు నమోదు చేసుకోవాలి...

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్...

జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, క్లినికల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, బయోమెట్రిక్ అటెండన్స్ విదిగా సిబ్బంది అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి రోజు సిబ్బంది అందరూ బయోమెట్రిక్ నందు ఫేస్ రికగ్నేషన్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలి అని, కార్యాలయంలో సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు పరిష్కరించాలని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజావాణి లో భూ సమస్యలు పై 5, %ణవీనూ -1, ణూూ -2, =ఉ%బి-01,ఇతర శాఖలు 4 మొత్తం 13 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ పద్మారావు, శ్రీలత కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు జడ్పీ సీఈఓ అప్పారావు, స్త్రీ,శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రేడ్డి డిసిఒ పద్మ , సిపిఒ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ అనమాల యాకయ్యకు రెండు రాష్ట్రస్థాయి అవార్డులు

ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపిన ప్రముఖులు అధికారులు

సూర్యాపేట ఆగస్టు 19 నిజం చెపుతాం న్యూస్

హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న అనమాల యాకయ్య

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో చెందిన సాక్షి ఫోటోగ్రాఫర్ అనమాల యాకయ్య రెండు రాష్ట్రస్థాయి అవార్డులను దక్కించుకున్నారు. కేటగిరి రెండులో రైతు భరోసాపై తీసిన చిత్రానికి గాను రాష్ట్రస్థాయి రెండవ అవార్డు, కేటగిరి నాలుగులో గృహ జ్యోతిపై తీసిన చిత్రానికి గాను రాష్ట్రస్థాయి కన్సోలేషన్ అవార్డుకు ఎంపికయ్యారు. సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ అనమాల యాకయ్య ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సాక్షి పత్రికకు ఫోటోలు అందిస్తూ ఫోటో జర్నలిస్టుగా తన సత్తా చాటుతున్నారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఫోటోగ్రఫీ వేడుకల్లో పలు అవార్డులు గెలుచుకున్నారు. సాక్షి దినపత్రిక ఫోటో జర్నలిస్టుగా తనదైన శైలిలో ముందుకు సాగుతున్న అనమాల యాకయ్య ఒకేసారి రెండు రాష్ట్రస్థాయి అవార్డులు దక్కించుకోవడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సోమవారం హైదరాబాదులోని గ్రీన్ పార్క్ హోటల్ లో నిర్వహించిన కార్యక్రమంలో సాక్షి స్టాఫ్ ఫోటో జర్నలిస్టు అనమాలయాకయ్య రెండు రాష్ట్రస్థాయి అవార్డులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి %అడజూతీ%కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు

రెండు రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న నమస్తే తెలంగాణ ఫోటోగ్రాఫర్ సైదిరెడ్డి

సూర్యాపేట ఆగస్ట్ 19 చెపుతా%శీ% న్యూస్

- గృహజ్యోతికి రాష్ట్రస్థాయి మొదటి అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సైదిరెడ్డిని అభినందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కుటుంబ సమేతంగా అవార్డులతో పాటు నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్న సైదిరెడ్డి

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ కాంపిటీషన్లో సూర్యాపేట జిల్లా నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ పి. సైదిరెడ్డి సోమవారం హైదరాబాదులోని గ్రీన్ పార్క్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు చేతులమీదుగా అందుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ కాంపిటీషన్లో సూర్యాపేట జిల్లా నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ నాలుగవ కేటగిరిలో గృహజ్యోతి పథకానికి సంబంధించిన చిత్రానికి మొదటి అవార్డు రాగా, మొదటి కేటగిరీలో మహాలక్ష్మి పథకంపై తీసిన చిత్రానికి ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకానికి సంబంధించి జర్నలిస్టు సైదిరెడ్డి తీసిన చిత్రం ఉత్తమ చిత్రంగా మొదటి అవార్డు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. అలాగే మరో పథకం మహాలక్ష్మి పథకం కు ఫోటో జర్నలిస్టు పి. సైదిరెడ్డి ప్రోత్సాహక బహుమతి అందుకోవడం గర్వనీయమన్నారు. ఫోటో జర్నలిస్టు సైదిరెడ్డి తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఫోటో కాంపిటీషన్లో ప్రతి ఏటా అవార్డులు అందుకోవడం సైదిరెడ్డి వృత్తి నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఫోటో జర్నలిస్టులు కేవలం సమస్యలపైనే కాకుండా ప్రభుత్వ పథకాలపై కూడా ఇలా ప్రజల్లో అవగాహన కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున రాష్ట్రస్థాయి రెండు అవార్డులు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 30 ఏళ్ల ఫోటో జర్నలిస్టు జీవితంలో ప్రభుత్వపరంగా ఎన్నో అవార్డులు అందుకోవడమే కాకుండా ఫోటో జర్నలిస్ట్ సంఘాలు, ఇతర సంస్థలు నిర్వహించే పోటీల్లో కూడాఎన్నో అవార్డులు రావడం సంతోషం అన్నారు. ఈ అవార్డును కుటుంబ సభ్యులతో కలిసి తీసుకోవడంచాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రావడం పట్ల నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు...

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .....

సూర్యాపేట ఆగస్టు 19 నిజం చెపుతా%శీ% న్యూస్

రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లాలోని రైతులను ఇబ్బందులకు గురిచెస్తున్న ఇద్దరు తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కోదాడ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సాయిరాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. సుజిత్ పై రైతుల నుండి పలు ఆరోపణలు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోదాడ ఆర్డీవో ను విచారణకు ఆదేశించారు. విచారణలో వాస్తవాలు నిజమేనని తేలడంతో కోదాడ తహశీల్దార్ సాయి రాంను బదిలీ చేశారు.

కేటీఆర్ ను కలిసిన రాజు నాయక్

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు19 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని మర్యాద పూర్వకంగా కలిసిన నారాయణపురం మండలం వాచ్యా తండా బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి యువజన విభాగం నుండి కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి తమ శాయశక్తుల పనిచేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

185 వ ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ వేడుకలు..

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 19 (నిజంచెపుతాం): మండల కేంద్రంలో 185వ వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటోగ్రాఫర్ పితామహుడు శ్రీ లూయిస్ డాగ్యురే, చిత్రపటానికి పూల మాలవేసి ఫోటోగ్రఫీ డే,ని ఘనంగా స్థానిక చౌరస్తాలో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి లింగస్వామి,ఆధ్వర్యంలో వృద్ధులకు ఫోటో గ్రాపర్స్ పండ్ల పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అద్భుతాలను చిత్రవిచిత్రాలను బంధించాలంటే ఒక ఫోటోగ్రాఫర్ కు దక్కుతుందన్నారు,పెళ్లి సందడిలో శుభ కార్యాలయాలను బంధించి బహుమతిగా అందజేసే వాడే ఫోటో గ్రాఫర్ అని అన్నారు,ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య,కొండ శ్రీకాంత్, ఫోటోగ్రాఫర్స్ మండల ఉపాధ్యక్షులు గంగాపురం సాయి గౌడ్,మందుగుల సాయి కిరణ్,బొంగు మధు,వంగరి సాయి,అందే నరేష్,కొండ నవీన్,ఫోటో గ్రాపర్స్ తదితరులు పాల్గొన్నారు.

నాటి నుండి నేటి వరకు రక్షాబంధన్ తో కొనసాగుతున్న అన్నా చెల్లెల అనుబంధం

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 19 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం నాకు నీవు రక్ష, నేను నీకు రక్ష, మనమందరము దేశానికి రక్ష అంటూ,అన్నకు చెల్లి రాఖీ కట్టి తన అనుబంధాన్ని నెమరు వేసుకుంటుంది.

రక్షాబంధన్ పండుగ వేళ చెల్లితో రాఖీ కట్టించుకున్న అన్నా చెల్లెల అనుబంధం వెళకట్టలేనిది ఈ పండుగ మధురస్మృతులు సంవత్సరం మొత్తం ఉంటాయనడంలో సందేహం లేదు. చెల్లి ఆత్మీయంగా కట్టిన రాఖిని అన్న పదిలంగా దాచుకుని దాని మధురస్మృతులను తలుచుకుంటూ కష్టాలను లెక్క చేయకుండా అన్ని రంగాల్లో విజయం సాధించుకుంటున్నారని,అనేక మంది విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

మన పూర్వీకులు హైందవ సాంప్రదాయం తెలియజేసిన ప్రకారం రక్షాబంధన్ యొక్క గొప్పతనం గురించి తెలుసుకుందాం.పూర్వం దేవతలకు,రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది.యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై,తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది.రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది.సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు.సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనమే నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

నియోజకవర్గ ఆడపడుచులతో రక్షా బంధన్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 19 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ఆడపడుచులతో కలసి రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్నారు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి –ఈ సందర్భంగా ఆయన మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు అందరికి సోదరభావాన్ని, ఐక్యతను చాటేలా జరిగాయని ఆయన పేర్కొన్నారు.

అందరం కలిసి పర్యావరణాన్ని రక్షించాలి-ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 19(నిజం చెపుతాం). నేను నా మిర్యాలగూడలి కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సూర్య తేజ రైస్ మిల్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లు అసోసియేషన్ వారు 250 మొక్కలు నాటడం జరిగింది .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మొక్కలు నాటడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మార్పులకు, కాలుష్య నియంత్రణ కు ముందుగానే అడ్డుకట్ట వేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నిర్ణయించుకున్నాం.. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 20 వేల మొక్కలను నారుతామని ముందుకు వచ్చారు .. అందులో భాగంగా ప్రతీ రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటడం జరుగుతుంది .. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత , వర్గ, పార్టీ విబేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి మొక్కలు నాటి భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని కాలుష్య రహిత నియోజకవర్గంగా తీర్చిధిద్దాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

బహుజన రక్షాబంధన్ కార్యక్రమం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 19(నిజం చెపుతాం).

మిర్యాలగూడ పట్టణంలో అమరవీరుల స్తూపం దగ్గర బంటు కవిత బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి , చేగొండి మురళి యాదవ్, మిర్యాలగూడ డివిజన్ యాదవ్ సంగం ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది, సోదరి బంటు కవిత మాట్లాడుతూ. , రక్షాబంధన్ లేదా రాఖీపూర్ణిమ పండుగను అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమ అనురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు,,, అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా కట్టే రాఖి,, ఒక పట్టి ని కట్టటం ఈ పండుగ ప్రాధాన్య విశేషం రాఖీ అనగా రక్షణ బంధం, అక్క తమ్ముడు జరుపుకునే మహోత్తరమైన పండుగ తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేది ఈ రాఖీ బంధం,,అందరికీ రాఖీ కట్టి మిఠాయిలు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో, సామాజికవేత్త డాక్టర్ రాజు గారు, బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిరిసా ల శే నయ్య, బహుజనముక్తి పార్టీ ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు మోసిన్, బిసి జేఏసీ కోకన్వీనర్ దాసరాజు జయరాజు,, మిర్యాలగూడ యాదవ సంఘం అధ్యక్షుడు చిమట ఎర్రయ్య, గౌరవ సలహాదారు కేపీ రాజు గారు, సత్య ప్రకాష్ నాయుడు, రాజ్ కుమార్, జోసెఫ్, బీసీ సంఘం యువజన నాయకులు కొర్ర పిడత సురేష్ యాదవ్,టిల్ రమేష్ ,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

పాల్ రాజు సూపరింటెండెంట్ ఇంజనీరు కి ఘన స్వాగతం

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 19 (నిజం చెపుతాం)

పాల్ రాజు సూపరింటెండెంట్ ఇంజనీరు సూర్యాపేట వలయము నుండి నల్లగొండ వలయము కి బదిలీపై వచ్చిన సందర్భంలో, నల్లగొండలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం వారి తరపున మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. పాల్ రాజు సూపరింటెండెంట్ ఇంజనీరు ను నేత శాలువా కప్పి, పుష్పగుచ్ఛం తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారం శ్రీనివాస్ (రాష్ట్ర సహాయ కార్యదర్శి), జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఉట్కూరి గిరి, గంజి వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారి సాంబశివరావు, ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఉప ఇంజనీరు గోపికృష్ణ, జూనియర్ అసిస్టెంట్ చారి, విశ్వం, %ఉ% విభాగం ప్రధాన కార్యదర్శి దామనూరు ఈశ్వర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్ రాజు కి ఘన స్వాగతం, వారి భవిష్యత్తు ప్రయాణంలో విజయాలను కోరుకుంటూ స్వాగతించడం జరిగింది.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకుంటున్న మాదగోని వెంకటేష్

ంసంస్థాన్ నారాయణపురం ఆగస్టు 19 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో 185 వా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వముసమాచార,పౌర సంబంధాల శాఖ:హైదరాబాద్ నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినం–2024 ఫోటోగ్రఫీ రాష్ట్రస్థాయి కాంపిటేషన్ నిర్వహించారు.ఈ పోటీలో 900 ఫోటోలు పోటీ పడగా సంస్థాన్ నారాయణ పురానికి చెందిన మదగోని వెంకటేష్,తీసినటువంటి ఫోటో గృహజ్యోతి కేటగిరీలో 3 మూడవ అవార్డు దక్కింది.ఈ అవార్డు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి,సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు,చేతులమీదుగా అందుకున్నాడు.

మిర్యాలగూడలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 19 (నిజం చెపుతాం)

మిర్యాలగూడలోని రౌండ్ వద్ద గల చక్రి స్టూడియో దగ్గర 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు నూతన అధ్యక్షుడు గంధం నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు కాలంగి బ్రహ్మ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఫోటోగ్రాఫర్స్ పతాక ఆవిష్కరణ చక్రి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా అందరూ స్వీట్లు పంచుకుని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలపుకున్నారు.

ఈ వేడుకలో అధ్యక్షులు చక్రి, ప్రధాన కార్యదర్శి పందిరి లక్ష్మణ్, కోశాధికారి చేరుపల్లి నాగార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి ఎలియాస్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు సిలివేరు వెంకన్న, వసంత చారి, ఎండి యూసుఫ్, గుగులోతు పాండు, పగిళ్ళ వెంకన్న, మనోహర్ స్టూడియో అంజయ్య, చింతకాయల నగేష్, అభినవ్ రెడ్డి, కట్ట సంతోష్ రెడ్డి, డనుంజయ్ రెడ్డి, జెన్నీ, తిరుమల స్టూడియో శ్రీను, కమిటీ సభ్యులు పోషమ్ శివ, %వీణ%. సద్దాం హుస్సేన్, జలనీల రాజశేఖర్, మిడతపల్లి మధు, తూముల రవి, ఏడుకొండలు, సురేష్, లావూరి చందు, బంటు శ్రీనాథ్, బురి నాగరాజు, నర్సింహ, కార్తీక్, రఫీ, సల్ల ఈశ్వర్, బంటు సాయి, నక్క దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు

ఆలేరు ఆగస్టు 19 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో సోమవారం నాడు జంధ్యాల పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన క్రాంతి నగర్ కాలనీ వాసులు.

సంతోషి మాత గుడి వార్షికోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న బీర్ల ఐలయ్య

ఆలేరు ఆగస్టు 19 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక సంతోషిమాత గుడి వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.అనంతరం తాను రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలతో రాఖీలు కట్టించుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్,కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు కొంద్రాజు వెంకటేశ్వరరాజు,నీలం పద్మ,గంధమల్ల అశోక్,నీలం వెంకటస్వామి,కూళ్ల నరసింహులు,వల్లెపు ఉప్పలయ్య,పోరాల సతీష్,మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు,ఉట్కూరు సురేష్, కర్రే అజయ్ ,దడిగె అనిల్,చిన్నంరాజు,అనిల్,జట్ట సిద్ధులు,సంపత్,లోకేష్ ,భాస్కర్ ,నరేష్, అఖిల్, శివ, ఎండి బాబా,జ్ఞానేందర్,బొడ్డు మల్లేష్ పాము అనిత, గడిపే రేణుక ,జయ,నిర్మల,ఆలేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళాడాక్టర్ పై అత్యాచారంచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

రాజపేట, ఆగస్టు19(నిజంచెపుతాం)

బెంగాల్ మహిళా డాక్టర్ పైన అమానుషంగా అత్యాచారం చేసి చంపేసిన కిరాతక గుండాలను కఠినంగా శిక్షించాలని టీజేయు రాజాపేట మండల ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ అన్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు మహిళల ల పైన అత్యాచారాలు, మానభంగా లు, హత్యలు జరుగుతున్నాయని వీటి విషయం పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనీ, ఆ నిర్లక్ష్యాన్ని కనుక విడువకపోతే రోజు రోజుకు మహిళలపై జరిగే అఘాయిత్యాలు పెరుగుతాయని, ఈరోజు మహిళ పైన ఒక్కరే అత్యాచారం చేశారని నమ్మించి ఒకే వ్యక్తిని అరెస్టు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు? ఎందుకంటే ఇది సామూహిక అత్యాచారం అని డాక్టర్లు చెబుతున్నా గాని ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరికాదని, ఈ అత్యాచారం వెనుక ఉన్న గ్యాంగును మొత్తం బయటకు తీసి వారిని కాళ్లు చేతులు తీసేసి, వాళ్లు కూడా ఆ మహిళ పడ్డటువంటి బాధను, అనుభవించే విధంగా చేసి జీవితం అంటే ఇదా అని తెలుసుకునే విధంగా చేయాలని, వాళ్లు చేసిన తప్పును సమాజంలో ఇంకెవరు చేయకుండా తెలియజేసేలా వీరికి శిక్ష విధించాలని , వీళ్లు మానవజాతికి మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తించారని,ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

విద్యుత్తు షాక్ గురై ఇద్దరు మహిళలకు గాయాలు

న్నసొంత వాహనంలో ఆసుపత్రికి తరలించిన గౌటే లక్ష్మణ్, బీర్ల ఫౌండేషన్ అంబులెన్సు

రాజాపేట, ఆగస్టు 19(నిజంచెపుతాం)రాజపేట మధిర గ్రామమైన బంటు గూడెంలో సోమవారం ఇద్దరు మహిళలు కర్రె స్వరూప , మచ్చ శారద లకు విద్యుత్తు షాక్ గురై గాయాల పాలయ్యారు. దండెం పై బట్టలు ఆరవేసే క్రమంలో విద్యుత్ షాక్ తగలగా చేతులకు వారికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రాజపేటకు చెందిన గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్ తన సొంత వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తూ మార్గమధ్యంలో బీర్ల ఫౌండేషన్ అంబులెన్స్ లో ఎక్కించారు. వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. షాక్ లో ఉన్న మచ్చ శారదను మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. తక్షణ సాయం నిమిత్తం గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్ 5వేల రూపాయల సాయం అందించారు. ఆస్పత్రికి తరలించేందుకు మేడిశెట్టి సురేందర్, గొల్లేన నర్సింలు, కర్రె కనకయ్య లు వెంట ఉండి గౌటె లక్ష్మణ్ కు సాయం చేశారు.

పట్టణంలో రక్షాబంధన్ వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 19 (నిజం చెపుతాం)

రక్షాబంధన్ పండుగ సందర్భంగా పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో మరియు అవంతిపురం గ్రామంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సమాజంలో బాలికలు మరియు మహిళలు పట్ల సోదరాభావం కలిగించుకోవాలని అన్నారు. రాఖీపౌర్ణమి పండుగ సోదర, సోదరీమణులు ఒక్కరికొకరు అండగా నిలవాలని, ఆప్యాయతలను పంచుకునే రోజు అని ఆయన అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో మల్లెలబోయిన లక్ష్మి, దోనేటి మణి, నక్క నాగ లక్ష్మి, బంటు జశ్వంత్, బీ నిత్య, కే అమూల్య, బీ వరలక్ష్మి, సిరి, అంజలి సానియా, సౌజన్య, పూజ, జ్ఞానేశ్వరి, వెన్నెల, దీపిక తదితరులు పాల్గొన్నారు.

వర్ధకాలువ నీటి కోసం మాడుగులపల్లి మండలంలో రైతుల ఆందోళన

మారులపల్లి మండలం ఆగస్టు 19 (నిజం న్యూస్)

మాడుగులపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి రైతులు వర్ధకాలువ నీటి కోసం పొలాలు ఎండుతున్నాయని మండల కేంద్రంలో అద్దంకి నార్కట్పల్లి రహదారిపై ధర్నా నిర్ణయించడం జరిగింది వరద కాలు కింద ఉన్నటువంటి పొలాలు ఎండుతున్నాయని చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న రైతులు ధర్నా చేపట్టారు ప్రభుత్వం వెంటనే ఉన్నతాధికారులను సందర్శించి వాటర్ పంపిణీ చేయాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో రైతులు రామకృష్ణ శ్రీనివాస్ రెడ్డి సుధీర్ యాదవ్ వెంకన్న సైదులు తదితరులు పాల్గొన్నారు

మల్లారెడ్డి పల్లి గ్రామంలో పల్లె ప్రకృతి మనం చెట్లు నరికివేత...

పోలీసులకు జిల్లా అధికారులకు సమాచారం అందించిన పంచాయతీ కార్యదర్శి..

చింతపల్లి. ఆగస్టు 19 నిజం చెపుతాం.

గత ప్రభుత్వం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలలో ఒక్కొక్క గ్రామ పంచాయతీకి సుమారు పది లక్షల రూపాయల వరకు వెచ్చించి పల్లె ప్రకృతి వనాల ను ఏర్పాటు చేసింది. అయితే నేడు వాటిపై రక్షణ లేకపోవడంతో కొందరు గ్రామస్తులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో వల్ల ప్రకృతి వనంలో ఏపుగా పెరిగివున్న పచ్చని చెట్లను సోమవారం ఉదయం 9 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పెంచినటువంటి చెట్లను నరికి వేయడం ఎంతవరకు సమంజసమని ఆ గ్రామానికి చెందిన కొందరు గ్రామ పెద్దలు పంచాయతీ కార్యదర్శి కి సమాచారం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం తో గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయల లో తో పాటు ప్రతి ఇంటి ముందు చెట్లు నాటాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తుంటే మరోపక్క పెరిగిన చెట్లను నరకడం. దుండగలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా నరికి వేసిన చెట్లను బట్టి అర్థం అవుతుందని గ్రామపెద్దలు ఆవేదన వ్యక్తమరుస్తున్నారు. గ్రామంలో గతంలో ఉన్నటువంటి రాజకీయ కక్షలతోనే కొందరు వ్యక్తులు ఈ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తుంది. ఈ త తంగం చూస్తుంటే గ్రామాలలో రాజకీయ రగడ మొదలవుతున్నట్లు కనిపిస్తుంది. ఏది ఏమైనా గ్రామపంచాయతీ కార్యదర్శి కి కానీ, ఫారెస్ట్ అధికారులకు గాని, జిల్లా అధికారులకు గాని తెలియకుండా చెట్లను నరికి వేయడం నేరం చేసినట్లేనని గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శికి స్థానిక పోలీస్ స్టేషన్లో చెట్లను నరికిన దుండగలపై చట్టరీత్యాచార్యులు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లనట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి ఓ.సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి ఎస్ఐ. యాదయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయస్థాయి కుంగ్ పు కరాటే తైక్వాండో లో గోల్డ్ మెడల్ సాధించిన పెండెం అఖిల

తుర్కపల్లి, ఆగష్టు 19(నిజం చెపుతాం) :

భువనగిరి పట్టణంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో టైగర్స్ కుంగ్ పు అకాడమీ రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 4వ జాతీయస్థాయి కుంగ్ పు కరాటే తైక్వాండో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుండి 2000 మంది కుంగ్ పు కరాటే తైక్వాండో క్రీడాకారులు హాజరై కటాస్ స్పారింగ్ వెపన్స్ విభాగంలో పోటీల్లో తలబడ్డారు. ఈ పోటీల్లో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ భువనగిరి లో 8వ తరగతి చదువుతున్న తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం అఖిల ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, షీల్డ్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడు విద్యార్థినీ,విద్యార్థులకు, యువతీ యువకులకు ఈ యొక్క కుంగ్ పు కరాటే మార్షల్ ఆర్ట్స్ చాలా అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని ముఖ్యంగా అమ్మాయిలకు ఈ యొక్క మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం సెల్ఫ్ డిఫెన్స్ అలవర్చుకుంటారని తెలిపారు .ఈ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన పెండెం అఖిల ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ,తుర్కపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు అభినందించారు. రాబోవు కాలంలో మరిన్ని మెడల్స్ సాధించి జిల్లాకు,మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

భేరి యాదమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాలమహానాడు నాయకులు

మునుగోడు ఆగస్టు 19 (నిజం చెబుతాం): జాతీయ మాలమహానాడు మాజీ మునుగోడు మండల అధ్యక్షుడు , ప్రజానేత్రం విలేకరి మాతృమూర్తి భేరి యాదమ్మ ఆదివారం మృతి చెందారు..విషయం తెలుసుకున్న మాలమహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు,రాష్ట్ర కార్యదర్శి తెలగమల్ల యాదగిరి,నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం బాల శివరాజు,మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి,నాయకులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్, రెడ్డిమల్ల యాదగిరి లతో కలిసి భేరి యాదమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు..కుటుంబసభ్యులను పరామార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు...

జూనియర్ డాక్టర్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలనీ కొవ్వొత్తుల ర్యాలీ

యాదగిరిగుట్ట ఆగస్టు 19 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల పరిధిలోని కాచారం గ్రామంలో సోమవారం నాడు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించిన అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యమైయమైన వీటిని అరికట్టడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆర్ జి కార్ మెడికల్ కాలేజ్ లోని సెమినార్ హాల్లో జూనియర్ డాక్టర్ మ్మోతి పై పదిమంది అత్యాచారం,హత్య చేయడం దుర్మార్గమైన విషయం అన్నారు.ఇలా రెచ్చిపోతున్న దుండగులు పసిపిల్లల నుండి పండు ముసలి వరకు కూడా అత్యాచారాలు చేస్తూ యదేచ్ఛగా తిరుగుతున్నారనీ,ప్రతిరోజు ఇలాంటి ఘటనలు జరుగుతున్న పాలకులు ఎందుకు ఆపలేకపోతున్నారనీ ఇందులో వారి బంధువులు,వారి కొడుకులు,వారికి సంబంధించిన వాళ్ళు ఉండడం వలన ఇలాంటి ఘోరాలు పదే పదే జరుగుతున్నాయి. బస్సుల్లో, రైళ్లల్లో,హాస్పిటల్లో,స్కూళ్లలో ఎక్కడ చూసినా అత్యాచారాలు పెరిగిపోతున్నాయి.దేశం అభివృద్ధి చెందుతుందని పదేపదే చెబుతున్న ప్రధాని నిర్భయ లాంటి చట్టాన్ని తీసుకొచ్చిన,ఎన్కౌంటర్లు చేసిన ఎందుకు ఇలాంటి ఈ గోరాలను ఆపలేకపోతున్నారనీ ప్రశ్నించారు? మద్యం విచ్చలవిడిగా అమ్మడం యువత దానికి బానిస కావడం వారిని పట్టించుకోని మూలంగా,పని కల్పించని మూలంగా,అశ్లీల సాహిత్యము మూలంగా ఇలాంటి ఘోరాలు నిత్య కృత్యమయ్యాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వంటేరు మంజుల, బండారు మణెమ్మ, బాల వెంకటమ్మ, మహంకాళి రూతు, బేజాడి పద్మ, ఎండి ఫాతిమా బేగం,ఇప్ప ఉమా బర్మా మౌనిక, బేజాడి నరసమ్మ, చిన్నారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

రాజాపేట,ఆగస్టు 19(నిజం చెపు తాం) సోదర సోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయతకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను రాజాపేట మండలంలోని ప్రజలంతా సోమవారం ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆప్యాయతను చాటుకున్నారు.యువతులు మహిళల సందడితో ఇళ్లలో పండగ వాతావరణం నెలకొంది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

మిర్యాలగూడలో రక్షాబంధన్ వేడుకలు రాయపూడి భవాని ఆధ్వర్యంలో ..

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 19 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ షాబునగర్‌లో రక్షాబంధన్ పండుగను రాయపూడి భవాని ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయపూడి భవాని మాట్లాడుతూ, రక్షాబంధన్ అన్నా చెల్లెళ్ల మధ్య ఉన్న అనురాగ బంధానికి ప్రతీక అని, రాఖీ పండగ ద్వారా ఈ బంధం మరింత బలపడుతుందని అన్నారు. సోదరులు మరియు సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలు చిరకాలం నిలవాలని కోరుకుంటూ, ఈ పండుగను కుటుంబ సమేతంగా జరుపుకోవాలన్నారు. ఆమె తమ్ముడు భార్గవ్‌కు రాఖీ కట్టి, సోదరి తన సోదరుడి రక్షణ కోసం ప్రార్థించడం, సోదరుడు తన చెల్లిని అన్ని సమయాల్లో రక్షించడానికి ప్రతిజ్ఞ చేయడం అనేది రక్షాబంధన్ యొక్క మాధుర్యాన్ని తెలిపే సాంప్రదాయమని వివరించారు. వేడుక అనంతరం మిఠాయిలు పంచి, పండుగ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. రాయపూడి భవాని అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

మా కులస్తుల ఫ్లెక్సీ చించిన వారినీ గుర్తించి చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 19 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణ పరిధిలో ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీమైసమ్మ గుడి దగ్గర ఆదివారం బోనాల పండుగ సందర్భంగా కాలనీ పెద్దల సమక్షంలో బోనాల పండుగను నిర్వహించుకోవాలని అందరం కలిసి నిర్ణయించుకున్నాం. మాదిగ కులస్తుల మైన మేము బోనాల పండుగ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు కొమ్ము శ్రీను, మరి కొందరి మా కులస్తులతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని కొంతమంది కాలనీవాసులు అయిన సూరోజుఉపేందర్, పసుపులేటిరాము, పతాని కృష్ణ, నక్క శ్రీను వారు మీరు ఇక్కడ ఫ్లెక్సీ పెట్టకూడదు వేరే దగ్గర పెట్టుకోండి అంటూ నాన దుర్భాష లుఆడి మేము ఏర్పాటుచేసినఫ్లెక్సీని కాలనీ కౌన్సిలర్ భర్త అయిన సాధినేని శ్రీనివాసరావు ప్రోత్సాహంతో ఫ్లెక్సీని చింపి వేశారని అనుమానం ఉందని వారు అన్నారు. ఫ్లెక్సీని చింపమని ప్రోత్సహించిన, చింపిన వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసిన వారిలో మహారాజుల సేవ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులుపిచ్చయ్య,భాస్కర్,కోటి,నాగయ్య,ప్రశాంత్,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్ మోమితపై అత్యాచారం మరియు హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

దేశోజు మధు ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి , పులుసు సుజాత, ప్రగతి శీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)జిల్లా సహాయ కార్యదర్శిలి

సూర్యాపేట్ ఆగస్టు 19 నిజం చెపుతాం న్యూస్

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీలోజూనియర్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మోమితను తోటి డాక్టర్లు సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యంత అమానుషంగా అత్యాచారం చేసి గొంతు నలిమి హత్య చేసారు. ఈ హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో చిల్పకుంట్లలో మెయిన్ రోడ్ లొ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భముగా ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సుజాత పాల్గొని మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలొ మహిళలకు, విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోయిందని, దేశంలోని ప్రతిరోజు మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు, హింస,దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. మహిళా రక్షణ కోసం నిర్భయ లాంటి చట్టాలు తీసుకువచ్చినప్పటికీ పునరావతం అవుతూనే ఉన్నాయని అన్నారు. సామ్రజ్య వాద విష సంస్కృతిని, ఆ భావజాలాన్ని అరికట్టాలని అన్నారు. అప్పుడే కొంత మార్పు తీసాకరాగులుగుతామని అన్నారు. దాడులు చేసిన వారిని భౌతికంగా ఎన్కౌంటర్ చేసిన ఎలాంటి మార్పు రావడం లేదని ఆచరణలో రుజువు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసారు. అన్ని రంగాలలో మహిళలకు రక్షణ కరువైందని, చివరికి ప్రజల ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్లకి రక్షణ లేకుండా పోయిందని, మౌనిత మృతిపై సుప్రీంకోర్టు జడ్జి చేత న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యవర్గ సభ్యురాలు కూసు జయసుధా,మున్న సుగుణమ్మ,మున్న వెంకమ్మ, జటంగి లింగమ్మ,ఉప్పుల రామతారా,మున్న సోమమ్మ,కుసు వెంకటమ్మ,కుసు రామతారా,గ్రామ అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు దగ్గుల మల్లయ్య, కూసు వెంకటయ్య, ఉప్పునూతల మల్సూరు,యలమకంటి సత్తయ్య, కూసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

భూమి పూజకు హాజరైన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

సూర్యాపేట ఆగస్టు 19 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట పట్టణంలోని స్థానిక తొమ్మిదో వార్డులో గల ఫ్రెండ్స్ హెయిర్ స్టైల్ ప్రోపరేటర్ ఆలగడప నగేష్ రాజ్యలక్ష్మిలా నూతన గృహ నిర్మాణానికి ఏర్పాటుచేసిన భూమి పూజలో పాల్గొన్న సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు స్థానిక వార్డు కౌన్సిలర్ బత్తుల లక్ష్మీ జానీ యాదవ్ ఈ కార్యక్రమంలో 9వ వార్డు వ్యాపారవేత బండారు వెంకన్న, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ళు అక్క తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రాఖీ కట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ

అన్నా చెల్లెళ్ళు అక్క తమ్ముళ్ల అను బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.

సూర్యాపేట ఆగస్టు 19 నిజం చెపుతా%శీ% న్యూస్

సోమవారం రాఖీ పండుగ సందర్భంగా ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదమ్ములకు ఎలాంటి ఆపద రాకుండా అక్క చెల్లెళ్ళు రాఖీ కట్టి రక్షగా నిలుస్తారని అన్నారు. అలాగే రాఖీ కట్టిన అక్క చెల్లెళ్లకు అన్నదమ్ములు మేమున్నామని భరోసాను ఇస్తారని అదే రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశం అన్నారు. సూర్యాపేట పట్టణ అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు రాఖీ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

రక్షాబంధన్ వేల మహిళలకు రక్షణగా నిలిచిన సూర్యాపేట DSP రవి.

సూర్యాపేట ఆగస్టు 19 నిజం చెపుతా%శీ% న్యూస్

పండగ రోజు పటిష్ట భద్రతఅన్నల వద్దకు చెల్లెళ్లు క్షేమంగా చేరేలా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక చర్యలు.

%ణుూ% పనితీరుపట్ల హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు.

అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. ఈ రాఖీ పండు రోజున చెల్లెల్లు తమ అన్నాతమ్ముళ్లు క్షేమంగా ఉండాలని రక్షగా రాఖీ కడతారు. ఈ రాఖీ పండుగ సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి తమ తమ అన్నాతమ్ముళ్ల వద్దకు వెళ్లేందుకు మహిళలు పెద్దయెత్తున వారివారి గ్రామాలకు బయలుదేరుతారు. ఆ క్రమంలో సూర్యాపేట జిల్లాకేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణ మహిళలతో కిక్కిరిసి పోయింది. మహిళల రాకపోకల సందర్భంగా ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని గుర్తించిన సూర్యాపేట %ణుూ% రవి హుటాహుటిన కొత్తబస్టాండ్ వద్దకు చేరుకొని ట్రాఫిక్ %ూ×% సాయి రాం కి పలు సూచనలు చేస్తూ ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ సిబ్బందితో తక్షణ చర్యలు చేపట్టారు. పండుగ పూట ప్రతిఒక్క అన్న చెల్లెళ్లతో రాఖీలు కట్టించుకుంటుంటే సూర్యాపేట %ణుూ% రవి మాత్రం రాఖీకి వెళ్లే మహిళలు క్షేమంగా వారి ఇంటికి చేరుకోవాలని విధులు నిర్వర్తించడం పట్ల ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే సామేలుకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క

హైదరాబాద్ ప్రతినిధి ఆగస్టు 19 నిజం చెబుతాం

అన్నా చెల్లెల అనుబంధానికి అక్క తమ్ముడు అనురాగానికి ప్రత్యేకత రాఖీ పండుగని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు సోమవారం రాఖీ పండుగను పురస్కరించుకొని, హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధన సరి సీతక్క తో కలిసి రాఖీ కట్టించుకుని, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి ఆమె ఆశీర్వాదం స్వీకరించారు.. దీనితో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్రంలోని ప్రజలంతా ఆరోగ్య ,అష్టైశ్వర్యాలు సుఖశాంతులతో జీవించాలని కోరారు.

సూర్యాపేట పట్టణంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

సూర్యాపేట ఆగస్టు 19 నిజం చెపుతాం న్యూస్

జెండా ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షులు కోక్కుల శేఖర్

185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మీ దుర్గ ఫోటో స్టూడియో ఆవరణలో పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్ జెండా ఆవిష్కరించి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డ్యాగురే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జనగాం క్రాస్ రోడ్ లోని గాంధీనగర్ వద్ద గల స్నేహానిలయం నందు మానసిక వికలాంగులు, అనాధలకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ మిత్రులందరితో కలిసి మానసిక వికలాంగులతో ఫోటోగ్రఫీ వేడుకలు నిర్వహించుకోవడం చాలా హర్షనీయం గర్వించదగ్గ విషయం అన్నారు ఫోటోగ్రఫీ మిత్రులందం కలిసి ఐక్యంగా యూనియన్ సమస్యలను పరిష్కరించుకొని పలు రకాల సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్ మాట్లాడుతూ మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతనంగా తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుణగంటి సురేష్, పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్, ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ హరినాధ చారి, కొచ్చర్ల రవి, సాయి రెడ్డి, దుర్గారావు, నజీర్ బాయ్, మాధురి నగేష్, గుడపూరి ప్రభు, సూరారపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెల అనుబంధమే.... రాఖీ పండుగ

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 19 నిజం చెబుతాం

అన్నా చెల్లెల అనుబంధానికి అక్క తమ్ముడు అనురాగానికి ప్రత్యేకత రాఖీ పండుగని, రాఖీ రోజున మహిళలు వేకో జామ నిద్రలేచి తరంగి స్థానమాచరించి నూతన వస్త్రాలను ధరించి, కుంకుమ బొట్టు , స్వీట్స్ రాఖీని తీసుకొని తన యొక్క అన్న తమ్ముళ్లకు రాఖీ కట్టడం అనాదిగా జరుగుతుంది. సంవత్సరానికి ఒకసారి వచ్చే రాఖీ పండుగ సందర్భంగా తమ పుట్టింటికి వెళ్లి తమ అన్నదమ్ములకు రాఖీ కట్టుకొని స్వీట్స్ పంపిణీ చేసి తన కష్టసుఖాలను కుటుంబ సభ్యులకు తెలియపరుస్తూ అన్న దమ్ముల కుటుంబాలు ఆరోగ్యంగా అష్టైశ్వర్యాలతో సిద్ధించాలని కోరుకుంటూ రోజు మొత్తం సంతోషంగా గడుపుతారు. రాఖీ పండుగ సందర్భంగా తుంగతుర్తి మండలంలో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు ఉద్యోగులు కార్మికులు కర్షకులు రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు.

అపన్న హస్తం కోసం... మహేష్ ఎదురుచూపు

రెండు కిడ్నీలు చెడిపోయి, డయాలసిస్, గుండె రోగంతో దవాఖాన.. భరించలేని ఖర్చులతో అయోమయం.

తుంగతుర్తి ఎంపీ, ఎమ్మెల్యేలు సహకారం అందించాలని వేడుకోలు

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 19 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలం కర్విరాల గ్రామానికి చెందిన

వగలగాని మహేష్..అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు....అసలే పేదరికం, చిన్నతనం లోనే మహేష్ తండ్రిని కోల్పోయాడు. తల్లి, కొడుకు కూలి పనిచేసుకుంటూ చెల్లె పెళ్లి చేశారు....మహేష్ కుటుంబ కష్టాలు బాధలూ తెలుసుకొని బ్రతుకు తెరువు కోసం చెన్నై వెళ్ళారు...మహేష్ బియ్యం షాపులో పనిచేస్తున్నాడు,తల్లి ఇండ్లల్లో పనిచేసుకుంటున్నారు..... మంచిగా వుంటున్న సమయంలోనే మహేష్ పెళ్లి కూడా చేసుకున్నాడు..ఇంతలో మాయదారి జబ్బు మహేష్ వెంట పడింది. మహేష్ కి రెండు కిడ్నీలు ఒకేసారి చెడిపోయాయి... చెన్నై లో పలు హాస్పిటల్ తిరిగిన లాభం లేక సొంత గ్రామానికి వచ్చారు... హైదారాబాద్ గాంధీ హాస్పిటల్లో రెండు నెలల పాటు వున్న కిడ్నీ దొరక్క డయాలసిస్ వరకి రెండు సార్లు పెట్టుకోవాలి అని చెప్పడంతో అక్కడినుండి సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి వచ్చారు... కొన్ని రోజులకు ఆరోగ్యం క్షీణిస్తూ వుండడంతో వారానికి మూడసార్లు డయాలసిస్ చేయాలని చెప్పడం జరిగింది.... మహేష్ భార్య విడాకులు ఇచ్చి వెళ్లి పోయింది....తల్లి కూలి పనులకు వెళ్తూ కొడుకుని కాపాడుకుంటూ వస్తుంది....అతని తల రాత ఏమో కానీ తనకిలా జరుగుతుందని అనుకోలేదు. హన్మకొండ హాస్పిటల్ కి వెళ్తే బ్రెయిన్ లో మచ్చ అని చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో తల్లి..,కొద్ది రోజులకి కడుపులో మంట, ఛాతిలో నొప్పి అని హాస్పిటల్ కి వెళ్తే (హృదయం)గుండె సాగిందని డాక్టర్ చెప్పడంతో.... దిక్కులేని స్థితి లో కుంటంబం, కొడుకు నీ కాపాడుకోవడం కోసం తల్లి దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది....దయచేసి కన్న తల్లి బాధ అర్థం చేసుకొని . ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9618278911 నెంబర్ కు ఆర్థిక పరంగా సహకారం అందించాలని , స్థానిక ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు తమ వంతు సహకారం అందించాలని, కుటుంబ సభ్యులు ,మహేష్ కోరుతున్నారు...

డయేరియాపై విద్యార్థులకు అవగాహన

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామం జడ్పీ పాఠశాలలో సోమవారం డయేరియాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. జల్ జీవన్ మిషన్ డిపిఎంయు జిల్లా కోఆర్డినేటర్ పి తేజ్ సంగీత్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని డయేరియా వ్యాధి లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. హెచ్ఎం రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు.

అయ్యా ప్రభుత్వ చెరువులను కాపాడండి

గంగ పుత్రులకు ఉపాధి కల్పించండి

ప్రభుత్వ చెరువులో అక్రమంగా వేసిన గ్రావెల్ రోడ్డును తొలగించండి

ఆదోని ఆగస్టు19(నిజంచెబుతాం) మండల పరిధిలో ఉన్న ఎస్ కొండాపురం రెవిన్యూ పరిధిలో ఉన్నటువంటి ఎస్ కొండాపురం చెరువులో ముస్తాక్అనేటటువంటి వారి యజమాని ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు మధ్యలో గ్రావెల్ రోడ్డు వేసి చెరువును రెండు భాగాలుగా విభజించాడని గత కొన్నేళ్లుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని చుట్టుపక్కల ఉన్న రైతులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ చెరువులను కాపాడాల్సినటువంటి అధికారులు మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి రైతులకు ఉపయోగపడాల్సినటువంటి చెరువులు కబ్జాలకు గురవుతుంటే అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని కొంతమంది ఏకంగా చెరువులను కబ్జా చేసుకున్న చెరువులో మట్టిని అక్రమంగా అమ్ముకుంటున్న సంబంధిత ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పలు రైతులు విమర్శిస్తున్నారు సర్వేనెంబర్ 11లో 24 ఎకరాలు విస్తీర్ణంలో ఉన్న ఎస్ కొండాపురం చెరువు ఒకప్పుడు నీటితో కళకళలాడేదని చెరువు కింద ఆయకట్టు భూముల్లో పంటలు పుష్కలంగా పండుతూ చెరువులో నీటితో ఆయకట్టు భూములు పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉండేదని కానీ నేడు చెరువు పూర్తిగా ఎడారిగా మారిందని చుట్టుపక్కల కొండల్లో నీరు చెరువులోకి రాకుండా ఎక్కడికక్కడే కబ్జా దారులు అడ్డు వేయడంతో చెరువులోకి నీరు రావడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు అయితే కబ్జా చేసుకున్న ఇలాంటి చెరువులను కాపాడాల్సిన అధికారులు ఎందుకు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు చెరువులు కబ్జాలకు గురి కావడంతో బోరు బావుల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయని ఒకప్పుడు ఏస్ కొండాపురం చెరువు కడగొమ్ము ఎక్కి పారడంతో కపటి,రంగాపురం రైతులకు ఎంతో ఉపయోగపడేదని చెరువులో నీరు ఎన్నో రోజులు వంకల్లో పారడంతో బోరు బావుల్లో భూగర్భ జలాలు పుష్కలంగా ఉండేదని కానీ నేడు ఆ పరిస్థితి కనపడటం లేదని అంటున్నారు చెరువులను కబ్జా చేసుకున్న విషయం అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని కబ్జాకోరులకి వత్తాసు పలికే విధంగా అధికారులు వ్యవహరి స్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత చిన్న నీటిపారుదల శాఖ అధికారులు అయితేనేమి రెవెన్యూ అధికారులైతేనేమి చెరువు మధ్యలో అక్రమంగా వేసిన గ్రావెల్ రోడ్డును తొలగించి చెరువును పునరుద్ధరణ చేసి వర్షపు నీరు నిలిచే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులతో కలిసి గంగపుత్ర సంఘం నాయకులు సోమవారం నూతన ఇంచార్జ్ సబ్ కలెక్టర్ గాబాధ్యతలు చేపట్టిన విశ్వనాథకు వినతిపత్రం అందజేశారు

హత్యకు కారకులైన నిందితులను ఉపేక్షించబోను :- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి

ఆదోని ఆగస్టు 19 (నిజంచెబుతాం)మండ పరిదిలో ఉన్న పెద్దహరివాణం గ్రామంలో హత్యకు గురైన బిజెపి కార్యకర్త శేకన్న పార్థివదేహాన్ని ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారధి సోమవారం పరిశీలించారు.హత్యకుసంబంధించినటువంటి వివరాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.హత్యకు గల కారణాలు తెలుసుకోవడానికి మరియు నిందితులను పట్టుకోవడానికి పోలీసులు మూడు రకాల బ్యాచీలుగా గాలిస్తున్నారని ,హత్య చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారుఇలాంటి సంఘటన చోటు చేసుకోవటం చాలా బాధాకరమని అన్నారు శేకన్న కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పరీక్షలపై కాషాయ ముద్ర: జక్కా రవీంద్రనాథ్..

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు రాజ్యాంగస్ఫూర్తిని కాలరాస్తూ, ప్రతిభావంతుల ఆకాంక్షలకు తిలోదకాలిస్తూ గత దశాబ్ద కాలంగా అన్ని కేంద్ర ప్రభుత్వ పరీక్షలలో చేపట్టిన కాషాయ నియామకాల పై చర్యలు తీసుకోవాలని"పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ డిమాండ్ చేసారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీని లేటరల్ పద్ధతిలో నియామకాలు చేపట్టే ప్రక్రియను ఖండిస్తూ ఏర్పాటుచేసిన సమావేశంలో జక్కా రవీంద్రనాథ్ మాట్లాడుతూ బిజెపి పాలనలో ఓ వైపు ప్రభుత్వ రంగ సంస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారగా, మరోవైపు ప్రభుత్వ నియామకాల ఎంపిక యూపీఎస్సీ నుంచి కాకుండా ఆర్.ఎస్.ఎస్ ద్వారా చేపట్టటం రాజ్యాంగ విలువలకు పాతరవేయటమే అని, అన్ని ప్రాధాన్య పోస్టులను సాధారణ భర్తీ పద్ధతిలో కాకుండా ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి లేటరల్ ఎంట్రీ ద్వారా తమకు అనుకూలంగా ఉన్న కాషాయ మూకలను ఎంపిక చేయటం భారత తిరోగమనానికి నాంది పలకటమే అని, గత దశాబ్ద కాలంగా జరిగిన అన్ని నియామ కాల పై ఆర్.ఎస్.ఎస్ ప్రభావం ఉందని, నీట్ మరియు ఇతర ఎంట్రన్స్ పరీక్షల పేపర్ లీకులు కూడా ఉత్తరాది వారికి మేలు చేకూర్చేందుకే అని, కావున ఈ దశాబ్ద కాలంలో జరిగిన అన్ని యూపీఎస్సీ నియమాలపై విచారణ జరిపి ప్రతిభావంతులకు జరిగిన అన్యాయాన్ని బహిర్గతం చేసి, వారికి న్యాయం చేయాలని" కోరారు.

ఎరువుల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ సహాయ సంచాలకులు వి రామకోటేశ్వరి

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు ఎరువుల వ్యాపారస్తుల దుకాణాలు స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు వి రామ కోటేశ్వరి సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఎరువుల స్టాకు గోడౌన్లను ఆమె తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా, డిఏపి,కాంప్లెక్స్, పొటాష్, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్అన్ని ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు.అలాగే మండలంలోని ఏడు (డీసీఎంఎస్, నిడుబ్రోలు సొసైటీ, పీటి పరువు సొసైటీ, దుప్పలపూడి సొసైటీ, మునిపల్లి సొసైటీ, చింతలపూడి సొసైటీ, పెదపాలెం సొసైటీ, భారతి నగర్ సొసైటీ) సొసైటీలలో కూడా డిఏపి,కాంప్లెక్స్ యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అందరూ డిఐపియూరియానే కాకుండా కాంప్లెక్స్ ఎరువులు కూడా వాడుకోవాల్సిందిగా రైతులకు సూచించడం జరిగింది.డీలర్లు ఎవరైనా ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం అవుతుందని ఆమె హెచ్చరించారు. ఎంఆర్పి కంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.రైతులు వారికి మొదటి దపాకి అవసరమైన ఎరువులు మాత్రమే కొనుగోలు చేయాలని తర్వాతి దఫాలకి కూడా అవసరమైన ఎరువులు కొనుగోలు చేయరాదని సూచించడం అయినది.అన్ని ఎరువులు ఎప్పుడు అందుబాటులో ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. తనిఖీలలో స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులతో స్థానిక మండల వ్యవసాయ అధికారి తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

పి.ఏ.సి.ఎస్ కంప్యూటరీకరణ పూర్తిచేయాలి

పార్వతీపురం, ఆగష్టు 19(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ పనులు వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం సహకారశాఖ కార్యాలయంలో వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ పనులను పరిశీలించారు. కంప్యూటరీకరణ పనులకు సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సహకార సంఘాలలోసభ్యత్వం కలిగిన సభ్యులందరి వివరాలను కంప్యూటరీకరించాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను స్వావలంబన చేయడానికి భారత ప్రభుత్వం కంప్యూటరీకరణ ప్రక్రియను చేపట్టిందని, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుకు సదరు డేటాను జాతీయస్థాయిలో అనుసంధానం జరుగుతుందని తద్వారా పిఎసిఎస్ కార్యకలాపాల సామర్థ్యాన్నిపెంచడం, రుణాలను వేగంగా పంపిణీచేయడం, లావాదేవీలఖర్చులను తగ్గించడం, చెల్లింపులలో అసమతుల్యతను తగ్గించడం జరుగుతుందన్నారు. సంఘాల కార్యకలాపాలలో పారదర్శకత పెరుగుతుందని, రైతులలో పిఎసిఎస్ పనితీరులో విశ్వసనీయత పెరుగుతుందన్నారు. కామన్ అకౌంటింగ్ సిస్టమ్ (సిఎఎస్), మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్) అమలు ద్వారా పిఎసిఎస్ లలో ఆన్లైన్ సేవలు అందుబాటులోనికి వస్తాయని, రుణాలు పొందడానికి, రుణాలు రీషెడ్యూలు పనులలో రైతులకు వేగవంతమైన సేవలు అందించవచ్చని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లా కోపరేటివ్ అదికారి పి.శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విద్యార్థుల నేత్ర పరీక్షలు

పార్వతీపురం ఆగష్టు 19(నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్ర వ్యాప్తంగా అమలు అవుతున్న పాఠశాల విద్యార్థుల నేత్ర పరీక్షలు లో భాగంగా మన్యం జిల్లా వ్యాప్తంగా 8 టీమ్ లతో ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 12466 మందికి కంటి పరీక్షలు చేసి 386 మందికి దృష్టి దోషము ఉన్నట్లు గుర్తించి వారికి ఉచితంగా కళ్ళ జోల్లు పంపిణీ చేస్తామని మరియు ఇతరత్రా కారణాల వలన రిఫరల్ చేసిన 13 మంది విద్యార్థులకు కార్పొరేట్ ఆసుపత్రి లో చికిత్సలు అందించనున్నట్లు జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డా సుకుమార్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబరు నెల వరకు అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు ప్రపంచ ఫోటోగ్రఫీ డే ను పురస్కరించుకొని పొన్నూరు ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక లక్ష్మీ స్టూడియో నందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కెమెరా సృష్టికర్త డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమ్మ సేవా నిలయం నందు వృద్ధులకు మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ జిలాని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న ఫోటోగ్రఫీ డే ఫోటోగ్రాఫర్లందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. కాలానుగుణంగా మార్పులు చెందినప్పుడే పోటీ ప్రపంచంలో మనుగడ సాధ్యమని కొత్త టెక్నాలజీ పట్ల ప్రతి ఫోటోగ్రాఫర్ అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి అసోసియేషన్ కట్టుబడి పని చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డిబిజి తిలక్ ,ఉపాధ్యక్షులు గేరా సుధీర్, జాయింట్ సెక్రెటరీ షేక్ జానీ షహీద్, ట్రెజరర్ బి రామాంజనేయులు, కోఆర్డినేటర్ బి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు గుల్జార్, వెంకట్, ఆంజనేయులు, ఫోటోగ్రాఫర్లు గోవర్ధన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు

అల్లూరి జిల్లా జాఫ్ యూనియన్ కమిటీ ఎన్నిక

నిజం న్యూస్ అల్లూరి జిల్లా

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని మార్కెట్ కమిటీ యార్డ్ లో ఏర్పాటుచేసిన జాఫ్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక ను ఎన్.యు.జె.ఐ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా సంస్థ కు అనుబంధంగా (జె.ఏ.ఏ) జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అల్లూరి జిల్లా జాఫ్ యూనియన్ ఎన్నిక ను జాఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే.వి.ఆర్ గోపాల్ వర్మ,అనకాపల్లి అధ్యక్షులు దాడి వెంకటరావు,మరియు నర్సీపట్నం ఇంచార్జ్ వీరబాబు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్లూరి జిల్లా జాబ్ యూనియన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అల్లూరి జిల్లా అధ్యక్షులుగా పనసల చిట్టిబాబు జిల్లా కార్యదర్శిగా సాగిన లక్ష్మణరావు కోశాధికారి కదుల శ్రీనువాష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా గబులంగి హనుమంత రావు. చింతపల్లి,జి.కె.వీధి,కొయ్యూరు మండలాల సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది

అల్లూరి జిల్లాకు చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థులు మృతి

నిజం న్యూస్ అల్లూరి జిల్లా

అనకాపల్లి జిల్లా కోటఉరట్ల మండలం మండలం కైలాసపట్నం లో పాషా ట్రస్ట్ అనాధ పేదా పిల్లలు ఆశ్రమం నడిపిస్తున్న పాస్టర్ అరుణ్ కిరణ్

ఈ యొక్క ఆశ్రమంలో 85 మంది విద్యార్థులను చేరదీసి వారిని పోషించి చదివిస్తున్నారు విద్యార్థులు యొక్క కుటుంబ సభ్యులతో శనివారం పేరెంట్స్ మీటింగ్ కూడా పెట్టారు ఏమి జరిగిందో ఏమిటో సుమారు పదిమంది విద్యార్థుల వరకు వాంతులు విరోచనాలు పట్టుకున్నాయి పాస్టర్ అరుణ్ కిరణ్ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థులను తీసుకొని వెళ్లి వైద్యం చేయించారు మరో ఇద్దరిని వాళ్ల కుటుంబ సభ్యులు కొయ్యూరు మండలం రెల్లాలపాలెం గ్రామం చెందిన ఒకరిని చింతపల్లి మండలం కిటమ్ముల పంచాయతీ నిమ్మలపాలెం చెందిన మరొకరిని తీసుకుని కుటుంబయకులు తీసుకు వెళ్లారు ఆ ఇద్దరు విద్యార్థుని విద్యార్థు రాత్రి మృతి చెందారు కొయ్యూరు మండలం రెల్లాలపాలెం గేమ్మిల, లీత్య 3వ తరగతి చింతపల్లి మండలం నిమ్మల పాలెం తాంబేలా జాషో 3 వ తరగతి ఈ ఇద్దరు విద్యార్థులు రాత్రి మృతి చెందారు మిగతా విద్యార్థులు అనారోగ్యం బారిన పడి కొంతమంది హాస్పిటల్ లో మరి కొంతమంది ఇల్లు వద్దనే అవస్థలు పడుతునట్టు సమాచారం అందుతుంది.దేని పై మరింత సమాచారం తెలియవలసి ఉంది.

అధికారులతో సమీక్ష సమావేశం ఎంపీడీవో

నిజం న్యూస్ అల్లూరి జిల్లా

జీ.కే వీధి ఆగస్టు:-మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఏపీవో,ఆర్ డబ్ల్యు ఏ.ఈ భగవంతు రావు, పి.ఆర్.ఏ ఈ జ్యోతి బాబు,ఈ. ఓ.పి.ఆర్డి పాపారావు, సచివాలయం సెక్రెటరీ, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం మండలంలో 16 పంచాయతీల్లో ఒకే రోజు 23వ తేదీన ఉపాధి హామీ పథకం గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈనెల 23వ తేదీన ఉదయం10 గంటల నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జాబితా అందరికీ వివరించమని అనుకూలంగా ఉన్న పనులను చేయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు: డిటి ప్రశాంతి

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- ఆగస్టు

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4అర్జీలు అందినట్లు డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంతి తెలిపారు.2 మామిళ్ళపల్లి పిఎస్, 2 ఇరిగేషన్, 1 ఆర్డబ్ల్యూఎస్ సంబంధించి అర్జీలు అందినట్లు ఆమె పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించి ఆయా శాఖలకు పంపి సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

వెల్గటూర్ లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

వెల్గటూర్ ఆగస్టు 19(నిజం చెపుతాం)వెల్గటూర్ మండల కేంద్రంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఫోటో అండ్ వీడియోగ్రఫీ యూనియన్ మండల అధ్యక్షులు బండారి సహదేవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే ఫోటో రంగంలో ఎన్నో అద్భుతాలు సృష్టించారని కొనియాడారు. ఆయన కృషి వల్ల ప్రపంచంలో కొన్ని కోట్లమంది జనాభా నేడు ఫోటోగ్రఫీతో జీవనాధారం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తిప్పర్తి సీతన్న,వేల్పుల రమేష్, కుశనపెల్లి రాజేందర్, వేముల ఉదయ్, సాగర్, నవీన్, సంపత్,రంజిత్,రాజేష్,చందు,శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

కత్తి కంటే గొప్పది తైక్వాండో కరాటే మార్షల్ ఆర్ట్స్

- ప్రమాదకర పరిస్థితులలో ఆడవారికి కరాటే ఉత్తమంగా నిలుస్తుంది

- నేటి సమాజంలో మనల్ని మనం కాపాడుకోవడానికి కరాటే ఎంతో దోహదపడుతుంది

- సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్ , నరేందర్ సాగర్ శ్రీనివాస్ యాదవ్

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 19 (నిజం న్యూస్) ప్రమాదకర పరిస్థితులలో మనల్ని మనం కాపాడుకోవడానికి తైక్వాండో కరాటే మార్షల్ ఆర్ట్స్ ఉత్తమంగా నిలుస్తుందని సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్ , నరేందర్ సాగర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో కోచులు శివ శంకర్ , రవి , పరశురామ్ లు సీనియర్ మాస్టర్స్ ఆధ్వర్యంలో 62 మంది విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్ , నరేందర్ సాగర్ మాట్లాడుతూ ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఒత్తిడి ఆందోళనలను తగ్గించడమే కాకుండా బలం, హార్ట్ ఫిట్‌నెస్, కోఆర్డినేషన్, బ్యాలెన్స్, యాక్టివ్ నెస్ ను మెరుగుపరుస్తుందని అన్నారు. ఆడవారికి కూడా కరాటే ఉత్తమంగా నిలుస్తుంది. ఈ రోజుల్లో ఎవరు లైంగిక దాడి చేస్తారో తెలియని పరిస్థితి కాబట్టి అనుకోని పరిస్థితుల నుంచి బయట పడేందుకు ఈ మార్షల్ ఆర్ట్స సహాయపడుతుందన్నారు. పంచ్ చేయడం, తన్నడం, ఇతరులను దగ్గరికి రానివ్వకుండా ఆపడం ఎలాగో నేర్చుకుంటూ.. కత్తి వంటి ఆయుధాలను ఎలా ఉపయోగించాలో కూడా తెలుసుకోవచ్చు అన్నారు. ప్రస్తుత సమాజంలో కరాటే ఒక గొప్ప కార్డియోవాస్కులర్ వ్యాయామంగా పేర్కొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ , నరేష్ నాయుడు , సంతోష్ యాదవ్ , రమేష్ రెడ్డి , శివ , మాధవ నాయుడు , నరేష్ నాయుడు , వెంకటపతి, జగదీష్ , సురేష్ , అరిఫ్ , రవీందర్ , నవీన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానవ సంబంధాలకు జీవం పోసిది ఫోటోగ్రఫీ

- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో కొత్తకోట ఫోటోగ్రాఫర్ యూనియన్

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 19 (నిజం న్యూస్)బీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని కొత్తకోట మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో లూయిస్ ఠాగూర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళు లర్పిస్తూ ఫోటోగ్రాఫర్లను చేతివృత్తులుగా గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మనిషి ఊహత్మతకు విభిన్న కళాత్మక చిత్రాలతో రూపుదిన ఫోటోగ్రాఫ్ ద్వారా జీవం పోసుకుందన్నారు. మారుతున్న కాలంతో పాటు మానవ సంబంధాలకు గుర్తుగా మనుషుల ప్రేమా మమతా అనురాగాలకు ప్రతీకగా ఫోటోలు స్వీట్ మెమోరీస్ నిలిచిపోతాయన్నారు. ఏదైనా ఫోటోలో జీవం ఉట్టిపడాలంటే ఫోటోగ్రాఫర్ ఎంతో అంకితాభావం, సృజనాత్మతకతో పనిచేయాల్సివుంటుందని.. అలాంటిది నేటి పరిస్థితుల్లో ఫోటోగ్రాఫర్ల కుటుంబాలు గడవడం చాలా కష్టతరంగా మారిందని అన్నారు. కావున కేదాగ్రాస ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లను చేతివృద్ధులుగా భావించి అభివృద్ధి పథకాలు అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్ కోశాధికారి వంశి శ్రీను ప్రధాన కార్యదర్శి వి బాలరాజ్ ఉపాధ్యక్షుడు గోపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సలాం ముజిప్ గోవర్ధన్ రాములు రాజు స్వామిఅంజి భూపాల్ అల్లావుద్దీన్ శ్రీనివాస్ రెడ్డి శేషు ఉస్మాన్ శేఖర్ ,ఫోటోగ్రాఫర్స్ , వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

శ్రీ భక్త మార్కండేయ శివాలయం గాయత్రి యజ్ఞం ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19,(నిజం న్యూస్)రామాంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ శ్రీ భక్త మార్కండేయ శివాలయం లో గాయత్రి యజ్ఞం, యజ్ఞోపవీతధారణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మేల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అలాగె రాఖీ పండుగా సందర్భముగా మహిళ సోదరీమణులు ఎమ్మేల్యే కి రాఖీ కట్టారు,ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు ,సురం శంకర్ ,ప్రశాంత్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,మనీష్,ఆలే రమేష్ ,పద్మశాలి సంగమ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

కేటీఆర్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీతా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19,(నిజం న్యూస్)రాఖీ పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ మహిళా నాయకురాలతో కలిసి పెద్ద ఎత్తున ప్రైవేట్ బస్సులో బిఆర్ఎస్ భవన్ కు తరలి వెళ్లి కేటీఆర్ కి రాఖీ కట్టి రాఖి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీత చిల్కానగర్ డివిజన్ మహిళలతో కేటీఆర్ గారికి రాఖీ కట్టించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా మహిళలను మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కాలం అధికారంలో ఉండదని మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అవుతారని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా రైతులు పడుతున్న బాధల నుంచి కెసిఆర్ విముక్తి చేస్తారని, ముఖ్యంగా రైతులని మహిళలను క్షోభ పెట్టిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం ఎక్కడ నిలువలేదని కొనియాడారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ మహిళ నాయకురాలు సుభద్ర, ఆండాలు, అనసూయ, సత్యవతి, లక్ష్మి, షైనాజ్, జయమ్మ, శారద, ఉమా, విజయలక్ష్మి, కనకధార, అంజలి, హేమలత, రాహులమ్మ ,కుమారి, రూప, రేణుకా, విజయ, సెట్ ట్రాక్, బాలు యాదవ్, గణేష్ ముదిరాజ్, బంటి గౌడ్, మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటగిరి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 19 (నిజం న్యూస్): కలియుగ దైవమైన భూలక్ష్మి సమేత శ్రీ వెంకటగిరి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం శ్రావణ నక్షత్రం యందు కొనసాగుతున్న పూజా కార్యక్రమంలో భాగంగా సోమవారం భక్తుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం మేళ తాళాలతో అంగరంగ వైభవంగా కొనసాగింది. నాలుగు గ్రామాల మధ్యలో వెలసిన వెంకటగిరి వెంకటనాధుని కళ్యాణం.. కనుల విందుగా అలంకరించిన కళ్యాణ మండపంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలు వినిపించాయి. స్వామి వారి వివాహ వేడుక అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రగణంలో ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భుజాలపై పల్లకిని మోస్తూ ఆలయం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో ప్రదక్షణాలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. ముందుగా భక్తులకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ రెడ్డి, బలిజేపల్లి శ్రీనివాసులు శెట్టి, భాస్కర్, వెంకటేష్, తిరుపతి రెడ్డి, రాజేష్, వినయ్ కుమార్, మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి. రావుల గిరిధర్

వనపర్తి బ్యూరో 20 ఆగస్టు (నిజం న్యూస్) : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ రావుల గిరిధర్, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 05 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.శ్రీ రావుల గిరిధర్, ఐ.పి.ఎస్. గారు తెలియజేశారు.

ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల సాధనకు కృషి చేస్తాం

- కుటుంబ సాధక బాధకాలు తెలుసుకుంటూ కార్యకర్తలకు అండగా ఉంటాం

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 19 (నిజం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంది దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కొత్తకోట మండల పరిధిలోని కనిమెట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో పార్టీ ఇన్సూరెన్స్ గా 2 లక్షల రూపాయల చెక్కును బాధ్యత కుటుంబ సభ్యులకు అండగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోని సందర్భంలో ప్రమాదాలు జరిగినప్పుడు పార్టీలో ఉన్న ప్రతీ కార్యకర్తల కుటుంబాలకు అండగా మంచి జరగాలని సదుద్దేశంతో చేసినటువంటి పార్టీ ఇన్సూరెన్స్ అందరికీ ఉపయోగకరంగా ఉందన్నారు. మరణించిన వ్యక్తి మనతో లేకపోయినా కుటుంబ సాధక బాధకాలు తెలుసుకుంటూ వారికి అండగా నిలిచే బాధ్యత బిఆర్ఎస్ పార్టీకి ఉందని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా మీ మాజీ ఎమ్మెల్యే ఆల అందుబాటులో ఉంటారని ప్రజా సమస్యల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి , ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ , మాజీ జెడ్పిటిసి వామన్ గౌడు , పొగాకు విశ్వేశ్వర్ , మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , గ్రామ సర్పంచ్ గాదం రాణీ పరమేష్ , కౌన్సిలర్ ఎరుకలి తిరుపతయ్య , రాములు యాదవ్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

"సహోదరత్వానికి ప్రతీక'.. రాఖీ పౌర్ణమి - మాజీ మేయర్, జక్క వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19,(నిజం న్యూస్)రక్షాబంధన్ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తోందని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. రాఖీపండుగ వేడుకలు వారి నివాసంలో జక్క దేవేందర్ రెడ్డి దంపతులు, జక్క రోషిరెడ్డి దంపతులు మరియు కుటుంభసభ్యుతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కో ఆప్షన్ సభ్యులు నజియా జావీద్ ఖాన్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ%ఆడబిడ్డలు తమ అన్నాదమ్ములకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భమని తెలిపారు. దేశవ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీక' అని పేర్కొన్నారు.

రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్న ప్రసాద వితరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 (నిజం న్యూస్)ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ నందు స్వయంభు బొప్పన చెరువు కట్ట మైసమ్మ తల్లి ఆలయమునందు రాఖీ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి అభిషేకం చేసి ఘనంగా పూజలు జరిపించారు, అనంతరం దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, దాతలతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయ కమిటీకి ఆలయ పూజారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు

తెలుగింటి ఆడపడుచులకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేసిన రావుల

వనపర్తి బ్యూరో 20 ఆగస్టు (నిజం న్యూస్) : సోమవారం రాఖీ పండుగ సందర్భంగా సోదరి విజయలక్ష్మి రావుల చంద్రశేఖరరెడ్డి గారికి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ అన్నకు చెల్లిరక్ష చెల్లికి అన్నరక్ష అని సమాజములో ఎన్నో వ్యవహారిక బంధాలు ఉన్న అత్యంత అనుబంధం తోబుట్టువులది అని అనుక్షణం సోదరుల సంక్షేమం కోరుకునేది మాత్రం అక్కాచెల్లెళ్ళు మాత్రమే అన్నారు. యాంత్రిక జీవితంలో అనుబంధాలు, ఆత్మీయతలు కరువు అవుతున్న ఈరోజుల్లో బావి తరాలకు వ్యవహారిక,సంప్రదాయ,ఆత్మీయ పలకరింపులు నేర్పించాల్సిన బాధ్యత మరవొద్దని అన్నారు.సిరిసంపదలు తాత్కాలికమేనని అనుబంధాలు ఆత్మీయతలు మాత్రమే శాశ్వతం అని అన్నారు.మనవెంట వచ్చేవి మంచి చెడు మాత్రమే అని గుర్తెరిగిన నాడు మానవ మనుగడకు సార్థకత చేకూరుతుంది అని మనం చూపిన ఆత్మీయత,చేసిన పనులు శాశ్వతంగా నిలిచిపోతాయి అని అన్నారు.మరోసారి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో 20 ఆగస్టు (నిజం న్యూస్) : జిల్లా కేంద్రంలో సోమవారం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో సీజనల్ వ్యాధుల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు జిల్లాలో ఎక్కడ నమోదు అయిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పాజిటివ్ కేసు నమోదు అయినా వెంటనే జిల్లా వైద్య అధికారి వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి పేరు, సేల్ నెంబర్, పూర్తి చిరునామా గ్రూప్ లో పెట్టాలని చెప్పారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులతోపాటు చుట్టూ పక్కల జ్వరం సర్వే చేయడం, రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరగాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అధికారులు పాజిటివ్ వచ్చిన ఇంటికి చేరుకొని దోమల వ్యాప్తి ఎక్కడి నుండి జరుగుతుంది అనేది పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవాలి. కుటుంబ సభ్యులను బయటకు పంపించి పైరత్రియం స్ప్రే చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో నమోదు అయిన పాజిటివ్ కేసులు జిల్లా వైద్య శాఖకు తెలిస్తేనే నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జ్వరం తో వచ్చే ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలు సేకరించి దయగ్నోస్టిక్ కొరకు ఎలిజా సెంటర్ కు పంపించాలని సూచించారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య రేటు తెలిపే సూచిక బోర్డులు ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్ద పెట్టాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిజీరియన్ లు అధిక సంఖ్యలో జరుగుచున్నాయని వీటిని కట్టడి చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పని చేసే మహిళా డాక్టర్లకు, మహిళా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ భద్రత కలిస్తుందని తెలియజేశారు. రాత్రి వేళల్లో పనిచేసే చోట ఒక కానిస్టేబుల్ ను ఉంచేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కలిగిన నూతన ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్ లు, దయజ్జస్టిక్ సెంటర్లకు జిల్లా కమిటీ ద్వారా ఆమోదము కొత్తగా ఆసుపత్రులు, దయజ్జస్టిక్ సెంటర్లు, క్లినిక్ లు , పాత వాటికి రెన్యువల్ కోరుచు ఆన్లైన్ ద్వారా పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించింది. దరఖాస్తులో నిబంధనల ప్రకారం సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలు పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న వాటికి కమిటీ ద్వారా ఆమోదం తెలిపింది. నిబంధనల ప్రకారం లేని వాటిని తిరస్కరించింది. జిల్లా వైద్య అధికారి డా. జయచంద్ర మోహన్, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డా. సాయినాథ్ రెడ్డి, పి హెచ్.సి ల మెడికల్ డాక్టర్లు, ప్రైవేట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్న ప్రసాద వితరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, (నిజం న్యూస్) ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ నందు స్వయంభు బొప్పన చెరువు కట్ట మైసమ్మ తల్లి ఆలయమునందు రాఖీ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి అభిషేకం చేసి ఘనంగా పూజలు జరిపించారు, అనంతరం దాతలు చెనరెడ్డి మోహన్ రెడ్డి ప్రమోద రవీందర్ రెడ్డి మమత దంపతుల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, దాతలతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయ కమిటీకి ఆలయ పూజారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు

అన్ని మతాల ప్రజలను గౌరవించాలి,బంగ్లాదేశ్ హిందువులపై జరుపుతున్న దాడులు ఖండించిన ముస్లిం సోదరులు

రామగుండం ఆగస్టు 19, నిజం న్యూస్. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ...గోదావరిఖని జామ మజీద్ సభ్యుల మరియు తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ 49 డివిజన్ కార్పొరేటర్ సనా ఫకృద్దీన్ ఆధ్వర్యంలో.. నిరసన వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ర్యాలి నిర్వహించి,హిందు ప్రజలపై..జరుగుతున్న దాడులను ఖండించారు.ప్రజా స్వామ్య దేశంలో అన్ని వర్గాల ప్రజల కుల మతాలను గౌరవించాలని సూచించారు.తక్షణమేహిందు మత బంధువులపై దాడులను నిలిపివేస్తూ...శాంతి నెలకోల్పే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఒక మతాన్ని కించపరచడం,మరొక మతాన్ని దూషించమని ఈ మత గ్రంథం ప్రోత్సహించదని పేర్కొన్నారు.ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా...అన్ని మతాల ప్రజలకు శాంతి సందేశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ మెంబర్స్ , కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

తబితా ఆశ్రమంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

రామగుండం ఆగస్టు 19, నిజం న్యూస్. ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్తబితా ఆశ్రమ పిల్లలకు అండగా ఉంటాం. మేడ చక్రపాణి, మంచికట్ల దయాకర్. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ మద్దెల దినేష్ ఆధ్వర్యంలో.. ఘనంగా రాఖి పౌర్ణమి వేడుకలు జరిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్వేకెట్స్ కొప్పుల నరేష్, భాను కృష్ణ తో పాటు, కార్మిక సంఘం నేత ఎం.ఏ. గౌస్, మరియు వై. లెనిన్, టీ. రమేష్ కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పోతన కాలనీలో ఖని: టూ టౌన్ పోలీస్ వారి అవగాహన సదస్సు

రామగుండం ఆగస్టు 19, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,స్థానిక పోతన కాలనీ నందు, గోదావరిఖని టూ టౌన్ పోలీస్ వారి చేత సీసీ కెమెరాలు, దొంగతనాలకు సంబంధించి గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాదరావు, అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో.. ప్రసాద్ రావు సిఐ మాట్లాడుతూ.. కాలనీలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే, పోలీసు వారికి సమాచారం అందించాలని, ప్రతి ఒక్క బ్లాక్ నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాటి వలన నేరం జరగకుండా.. నేరము జరిగినట్లయితే నేరస్తుని పట్టుకొనుటకు ఉపయోగకరంగా ఉంటుందని అన్ని రకాలుగా భద్రతగా ఉంటుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో.. గోదావరిఖని టూ టౌన్ పోలీస్ సిబ్బంది, పోతన కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఓసిపి- 3 మేనేజర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఐ ఎన్ టి యు సి నాయకులు

రామగుండం ఆగస్టు 19, నిజం న్యూస్. ఓసీపీ -3 మేనేజర్ గా భాధ్యతలు చేపట్టిన భరత్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపిన ఐ ఎన్ టి యు సి నాయకులు,కార్మికులు, ఓసిపి-3 మేనేజర్ గా భాధ్యతలు చేపట్టిన భరత్ కుమార్ ను, ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘం నాయకులు, మేనేజర్ కార్యాలయం లో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది.కార్మికులకు యాజమాన్యానికి వారధిగా మంచి పారిశ్రామిక సంభంధాలు కొనస గేలా.. సంక్షేమానికి పెద్దపీటవేస్తూ.. పని చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి జనరల్ సెక్రటరీ ఎం డి అక్రమ్, సెంట్రల్ సెక్రెటరీ ఎట్టెం కృష్ణ, పైడిపల్లి ప్రభాకర్,దశరథం గౌడ్, చిలుముల అవినాష్, ఆకుల రాజిరెడ్డి,బర్ల రవీందర్, కర్క శీను, ఆవునూరి రాజేశం, రావుల బాణాకర్,కంది శీను,బి.రవీందర్రావు, ఇటుకల బాలయ్య, జె.వెంకట్ రామ్ రెడ్డి, సైదులు,రమేష్, బానోత్ జాన్, కళ్లేపల్లి రాజేందర్,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

చెన్నరావుపేట రిపోర్టర్ఆగష్టు 19(నిజం న్యూస్)చెన్నారావుపేట మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి, మండల అధ్యక్షుడు పుట్ట రాజు జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ కేశబోయిన నరసింహారాములుకు శాలువ కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుట్ట రాజు, కోశాధికారి దొంతి సతీష్ గౌడ్ , ఉపాధ్యక్షుడు ఎగ్గడి రాజు , జిల్లా కార్యవర్గ సభ్యులు మండ కార్తీక్ గౌడ్,మండల సభ్యులు రామగిరి లక్ష్మణ్, గుడివాడ రాజు, ఇరుకుల రవి, అమ్మ రాజు, భాషబోయిన మహేష్, పోలు రాజు, అలువాల శ్రీను, కోక్కు రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు...

బయ్యారం యువత జీవితాలకు బెల్ట్ చీడ...

- విరివిగా బెల్ట్ షాపుల్లో మద్యం.
- పల్లెల్లో కొనసాగుతున్న అక్రమ మద్యం అమ్మకాలు.
- మద్యం మాఫియా దాహానికి పేద, మధ్యతరగతి కుటుంబాలు బలి.
- చాపకింద నీరులా అధికారుల తీరు.
- అక్రమ మద్యం అమ్మకాలకు నాయకుల అండదండ.

బయ్యారం:ఆగష్టు. 19.(నిజం చెపుతాం)తెలంగాణ ప్రభుత్వం బెల్టు షాపులను రద్దు చేయాలని ఓ పక్క కసరత్తు ప్రారంభించింది.అయినా సరే అదనంగా మరోపక్క వీధికో నాలుగు బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు అంటూ లైసెన్సు షాపుల్లో ఎమ్మారీ ధరలకు మద్యం విక్రయం చేస్తూ, మరి కొన్ని బ్రాండ్లను బెల్టు షాపులకు తరలించి షాపులో 15 నుండి 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ రెండు చేతులా సొమ్ముచేసుకుంటున్నారు. ఇక బెల్ట్ షాపుల విషయానికి వస్తే వారు నిర్ణయించిందే రేటు వైన్ షాపులు దోపిడి అలా ఉంటే బెల్టు షాపుల దోపిడి 20 నుండి 30 రూపాయల వరకు అధనం గా వసూలు చేస్తూ మద్యం ప్రియుల నుండి సొమ్ము చేసుకుంటున్నారని పలువురి ఆరోపణ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఇలాంటి ఆగడాలకు చెక్ పడినట్లేనన్న ఆశలు కూడా గాల్లో కలిసిపోయాయి. సీఎం రేవంత్ రెడ్డి బెల్ట్ షాపులను తొలగించాలని ఆదేశాలు జారీ చేసినా అవి కార్యరూపం దాల్చలేదు.

ఆక్సీజన్ ఇచ్చే చెట్లకు రాఖీలు కట్టే పండుగ...

- హరిత మిత్ర అవార్డు గ్రహీత. ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న

మహబూ బాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19. నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం 8 గంటలకు మంద కొమురమ్మ కాలనీలో ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో 6వ సంవత్సరం ఒక సంప్రదాయ ప్రకారం చెట్లకు పసుపు, కుంకుమలు పెట్టీ రాఖీలు కట్టి వృక్ష వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు అందరు అన్నదమ్ముల చేతికి రాఖీలు కట్టీ రక్షాబంధన్ పండుగ జరుపుకుంటారు, కాని దైద వెంకన్న చెట్లకు రాఖీలు కట్టించారు. ఈ సందర్భంగా హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న.ఎంఎస్పి జాతీయ నాయకులు పిరయ్యలు మాట్లాడుతూ, చెట్లు లేకుంటే మానవ మనుగడ సాగదని తెలుసుకొని ఎన్ని కష్టాలైన పాడుకుంటూ కూడా నా బాధ్యత అనుకోని రాబోయే భావితరాల కోసం 16 సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటు కుంటూ వాటిని వృక్షాలుగా చేస్తూ.తద్వారా చెట్ల వల్ల ఉపయోగలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేస్తున్నామన్నారు. చెట్లు అనేక జీవరాసులకు. మానవులకు ప్రాణవాయువు అందిస్తాయని అన్నారు. మనం విరివిరిగా మొక్కలు నాటడం వల్ల అవి వృక్షాలుగా ఎదిగి మన భవిష్యత్తు తరాలకు కాలుష్యం లేని ప్రకృతిని అందించినవారం అవుతమన్నారు. నేను లోగడ ఈ కాలనీలో నాటిన మొక్కలే వృక్షాలుగా అయినాయాని ఆ వృక్షలకే ఈ రోజు వృక్షాల పండుగ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఎండీ రజియా. కైక. పద్మ. సునిత. యాకమ్మ. సౌమ్య గుండెల సరిత. ఎండీ పాష. కృష్ణవేణి. వెంకన్న చంద్రశేఖర్. భిక్షపతి. రమా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మెడికల్ ఆఫీసర్ గ అవార్డు అందుకున్న డాక్టర్ శివ ప్రసాద్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 19 (నిజం న్యూస్) కొత్తగూడ మండలం లో ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్ గ విధులు నిర్వహిస్తున్నా డాక్టర్ శివ ప్రసాద్ జిల్లా ఉత్తమ మెడికల్ ఆఫీసర్ అవార్డు అందుకున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రభుత్వ చీఫ్ విప్ డా. రామచంద్రు నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు డి ఎం హెచ్ వో లు డాక్టర్ కు ప్రశంసా పత్రాన్ని అందించారు. విధి నిర్వహణలో శివ ప్రసాద్ వైద్యవృత్తిలో ఉంటూ గర్భిణీ మహిళలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన నియమాల పై అవగాహన కల్పిస్తూ సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ పేదలకు అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను గుర్తించి ఉత్తమ డాక్టర్ అవార్డును అందచేశారు . ఈ సందర్భంగా డాక్టర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ ఈ అవార్డు స్ఫూర్తితో పేదలకు నాణ్యమైన వైద్యసేవలను అందిస్తానన్నారు. అవార్డు అందుకోవడం పట్ల డాక్టర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19,(నిజం న్యూస్)సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం .డేవిడ్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు,ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి (7), స్త్రీ శిశు సంక్షేమ శాఖ 1, ఎల్డిఎం 1, డిపిఓ 1, డీఎఫ్ఓ 1, డిపిఆర్ఓ 1, పోలీస్ 1, మొత్తం కలిపి (13) దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేకుంటే తగిన సూచనలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎంపీటీసీ రమాబాయి మైబు సింగ్ రాథోడ్ ..

చెన్నరావుపేట రిపోర్టర్ ఆగస్టు 19(నిజం న్యూస్)సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను మాజీ ఎంపీటీసీ మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రమ బాయి మైబు సింగ్ రాథోడ్ అందించారు..చెన్నారావుపేట మండలంలోని చెరువు కొమ్ము తండకు చెందిన బాదిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ చెక్కులన అందిచారు..బాధితులు వా%శీ%కుడోత్ నవీన్ రూ.19500లు భుక్య వినోదవిజయ లకు రూ.16000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఎల్లాయిగూడెం మాజీ ఎంపీటీసీ రమబాయి మైబుసింగ్ రాథోడ్ అందించారు..ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు రావలసిన సహాయంలు ఆలస్యంగా అందించిన విషయం ప్రజాలందరు గమనిస్తున్నారని అన్నారు..కాని ప్రస్తుత మన ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో ఎన్నికల హామీలలో చెప్పిన అన్ని పథకాలను త్వరితగతిన ప్రవేశపెడుతూ ముందుకు సాగుతుంది. రాబోవు రోజులలో ప్రజల మన్ననలను పొందే విధంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కొర్ర మోహన్ భుక్య వస్రాం రవి జవర్ తదితరులు పాల్గొన్నారు..

ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట,ఆగస్టు19(నిజం న్యూస్): నర్సింహులపేట నూతన ఎస్సై గా వచ్చిన ఎం. సురేష్ ను మండలానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బండి రమేష్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,మాజీ వార్డు సభ్యుడు అంకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

- విజయలక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, (నిజం న్యూస్)అందరికీ అన్నా, చెల్లెలు అనుబంధం అక్క తమ్ముళ్ల అనుబంధం, కులమత బేధం లేకుండా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ రాఖీ పండుగ, అమ్మ కడుపులో పుడితేనే అన్న ,తమ్ముళ్లు అనుకోవద్దు. దేవుడిచ్చిన గొప్ప వరం" అన్న "అనే పిలిచిన పిలుపుకు విలువలు ఇచ్చి ముందుకు వెళ్లాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరు సోదరుభావంతో ఉన్న వారిని దూరం చేసుకోవద్దు. లేనిదానికి ఆరట పడొద్దు. మన తోబుట్టువులు కూడా ఒక టైంలో మనకు దూరంగా ఉన్నారంటే దేవుని నిర్ణయం అనుకోవడమే బాధపడి అయ్యో నాకు ఇలా అయింది అని చిందించవద్దు. మనకు దగ్గరైన బంధం లోనే మన అన్నదమ్ములను చూసుకుంటూ వారిని అన్న తమ్ములలాగా భావిస్తూ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నా.అన్న తమ్ముడా అని పిలిచిన అన్నా తమ్ముడు అని చెబుతూ తప్పులు చేయడం సంస్కారం కాదు. మనం మనుషులం బతికిన కొంతకాలమైనా ఆ పదానికి ఆ పిలుపుకు విలువ ఇవ్వాలని కోరుకుంటున్నాం. ఎవరో ఏదో చెప్పారని అవసరం లేదు. కొంతమంది మనుషులు ఉంటారు. ఎదుటివారి ప్రేమగా ఆప్యాయతగా అనురాగంగా ఉన్న తట్టుకోలేక లేనిపోని అబండాలు వేసారని అవసరం లేదు. మన మనుషు ప్రేమగా ఉంటే తట్టుకోలేరు. పిలుపుకు విలువలు ఇచ్చి ముందుకు వెళ్లాలని ఈ రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన విజయలక్ష్మి.

పట్టణ బ్రహ్మ కుమారి సంస్థలో ఘనంగా రక్షాబంధన్

- సంస్థ ఇంచార్జి రాజయోగిని సుజాత.

మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, ఆగస్టు 19,(నిజం న్యూస్)అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయినటువంటి రాఖీ పండుగను మాహబూబాబాద్ స్థానిక బ్రహ్మకుమారి సంస్థలో ఇంచార్జ్ రాజయోగిని సుజాత ఘనంగానిర్వహించారు,బ్రహ్మకుమారి సంస్థ సభ్యులకు రాఖీనీ కట్టి ప్రపంచ శాంతికి సౌభ్రాతృత్వమే మూలమని రక్షాబంధనం యొక్క పవిత్ర భావన ప్రతి మనిషిలో అనునిత్యం ఉండాలని అప్పుడే మనిషి తనకు తాను మేలు చేసుకుని సమాజానికి మేలు చేయగలరని సందేశం ఇచ్చారు. వేడుకలో పట్టణ సీఐ దేవేందర్ , ఎస్సై. దీపిక , పోలీస్ సిబ్బంది, డాక్టర్లు బీంసాగర్ ,చంద్రశేఖర్ రంజిత్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎం, రమేష్ , గోపి, రమణ, శరత్ కుమార్, ప్రభాకర్, ప్రవీణ్ ,ఎస్బిఐ,ఆంధ్ర బ్యాంక్ మేనేజర్లు నిమ్మ శ్రీనివాస్ సిబ్బంది,ఆర్టీసీ డిపార్ట్మెంట్డి, గురుమూర్తి , బి సారయ్య, సూపర్వైజర్లతో పాటు డ్రైవర్లు కండక్టర్లకు రాఖీలు కట్టి మిఠాయిలు పంపిణీ చేశారు .సంస్థ సభ్యులుచంద్రశేఖర్ ,సత్యనారాయణ, యాదగిరి ,నర్సయ్య, యుగేందర్, శ్రీనివాస్, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

శాసనసభాపక్ష సమావేశానికి హాజరైన మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19,(నిజం న్యూస్) హైదారాబాద్ నానక్ రామ్‌గూడలోని హోటల్ షెరటాన్‌లో తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎంపీలు పాల్గొన్నారు.

నర్సంపేట లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు19(నిజం న్యూస్) నర్సంపేట లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలను జరుపుకున్నారు. రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు .ఈ సందర్భంగా నర్సంపేట లో ఉన్న కందికొండ సమ్మయ్య కు ఉన్న నలుగురూ చెల్లమ్మ లు సమ్మయ్య కు రాఖి కట్టి అన్న మీద ఉన్న ప్రేమానుబంధాన్ని తెలియచేశారు.

సోదరభావానికి ప్రతీక రక్షా బంధన్ కమీషనరేట్ లో రాఖీ పండుగ వేడుకలు

రామగుండం ఆగస్టు 19,నిజం న్యూస్. రాఖి పండుగ సందర్భంగా ప్రజాపిత బ్రమ్మ కుమారిస్ ఇష్వారియ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో.. రామగుండము పోలీస్ కమీషనరేట్ లో పోలీస్ వారికీ రాఖి కట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి)కి బ్రమ్మకుమారి పద్మ,రాఖీ కట్టారు. బ్రమ్మ కుమారి పద్మ మాట్లాడుతూ.. అనురాగం, అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్ అనురాగం..ఆప్యాయత,అనుబంధాలను పంచేదే రాఖీ పండుగ అని ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలూ పనిచేసే పోలీసుల, వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవించాలని పేర్కొన్నారు.జ్ఞానం, పవిత్రత, శాంతి, ప్రేమ, సంతోషాలతో మనుషులు జీవించాలన్నారు. సిపి మాట్లాడుతూ ... సోదరీసోదరుల అనుబంధానికి గుర్తు రక్షాబంధన్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా రామగుండం కమిషనర్ కు వచ్చి సమాజంలోని అన్ని అందరికీ రక్షణ కల్పించే పోలీసు వారికి దైవ శక్తి రక్షణ ఉండాలని పోలీస్ వారి గురించి ఒక మంచి ఉద్దేశంతో ఇక్కడికి వచ్చిన అందరికి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారిలకు సిపి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, కన్న మధు , మల్లేషం, శ్రీనివాస్, బ్రహ్మకుమారీలు కీర్తి, సరోజన ,హరీష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. పలువురు హాజరయ్యారు.

జాతీయ ప్రధాన రహదారిపై రోడ్లపై గుంతలు పూడ్చివేత ఏటూరు నాగారం.ఎస్సై తాజుద్దీన్

ఏటూరు నాగారం ఆగస్ట్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: వంద్లలంలోని చిన్నబోయినపల్లి 163వ జాతీయ ప్రధాన రహదారి పై ప్రమాదకరంగా మారిన గుంతలను సోమవారం ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ స్వయంగా గుంతలు పూడ్చి వేయడం జరిగింది. ఎస్సై స్వయంగా గుంతలు పూడ్చివేస్తుండడంతో ప్రధాన రహదారి మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు పోలీసుల సేవలను కొనియాడుతూ శభాష్ పోలీస్ అంటూ అభినందించారు. ఈ మార్గం లో ప్రధాన రహదారిపై గతంలో గుంత లు ఏర్పడడంతో రాత్రిపూట ప్రయాణించే వాహనాలు ప్రమాదకరంగా మారిన గుంతలను గమనించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగిన సంఘటనలు నేలకొన్నాయి ఉన్నాయి. వాహన దారులు అతి వేగంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని. రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను గమనించి నిదానంగా వెళ్లాలని . వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మంగపేట ఆగస్టు 19 నిజం న్యూస్ గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థులకు తీరని అన్యాయం చేసే జీవో నెంబర్ 29 ని తక్షణమే రద్దు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ములుగులో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రూప్-1 ఓపెన్ కేటగిరి పోస్టులకు 1:50 నిష్పత్తిలో ఎంపిక అభ్యర్థుల జాబితాలో ఎంతమంది బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ , ఈడబ్ల్యూఎస్ , దివ్యాంగుల వర్గాలకు చెందినవారు ఉన్నారో ప్రభుత్వం బయటపెట్టాలని కోరారు. గ్రూప్-1 ఓపెన్ కేటగిరి పోస్టులకు రిజర్వేషన్ పాటించకపోవడంతో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 55 నిబంధనల మేరకు అభ్యర్థులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పొందుపరిచిన కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జీవో నంబర్ 46 అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి రాఖీ కట్టిన సోదరి లీలా

వేములవాడ,ఆగస్టు 19,(నిజం చెపుతాం) రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు వారి స్వగృహంలో తన సోదరి లీలా రాఖీ కట్టి స్వీట్స్ తినిపించారు. అన్న చెల్లెళ్ళ అనుబంధం, ఆత్మీయ అనురాగలకు మారు పేరు రాఖీ పౌర్ణమి పండుగ అని ప్రభుత్వ విప్ అన్నారు. నియోజకవర్గ సోదర సోదరీ మణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

దేశంలో ఆడవాళ్లపై అత్యాచారాలు ఆగేదెప్పుడు

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాత సత్య లక్ష్మిబీ

వేములవాడ, ఆగస్టు19, (నిజం చెపుతాం)ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీ కలకత్తాలో మోమిత అనే డాక్టర్ పై కొంత మంది మానవ మృగాలు చేసిన అగాయిత్యం సభ్య సమాజం తలదించు కునేలా ఉందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ దేవాలయం లాంటి పవత్ర ప్రాంతం హాస్పిటల్ లోనే కొంత మంది కామందులు మార్మాంగాల నుండి రక్తం దారల కారే విధంగా మృగాల్లు మానభంగమ్ చేశారని, మాటల్లో చెప్పలేని విధంగా చేయడం జరిగింది

28 లక్షల రూపాయలు దొంగిలించిన నలుగురు నిందితుల అరెస్ట్

- 24 లక్షల రూపాయలు నగదు,2 బైకులు మరియు 4-సెల్ ఫోన్ లు స్వాధీనం

రామగుండం ఆగస్టు 19 ,నిజం న్యూస్.తేదీ: 17.08.2024 రోజున ఉదయం 10:30 లకు బెల్లంపల్లి బజార్ మెయిన్ రోడ్ పక్కన గల సతేనా ఇడ్లి బండి కి చేరువలో నిలిపి ఉంచిన తెలుపు రంగు కార్ బి.నంబర్ టీ.ఎస్.13ఈ.జీ 8100 మారుతి ఎస్ - క్రాస్ నుండి 28 లక్షల రూపాయలు గల బ్యాగ్ ని ఇద్దరు వ్యక్తులు తెలుపి రంగు పల్సర్- ఎన్ ఎస్ 200 పై వచ్చి దొంగలించుకుని పోయిన విషయం లో నమోదు చేసి, రామగుండము సిపి శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి ఆదేశాల ప్రకారం మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ఐపిఎస్, పర్యవేక్షణలో, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య అధ్వర్యంలో నిందితులను పట్టుకోవడం కోసం నాలుగు ప్రత్యేక మైన పోలీస్ టీం లను ఏర్పాటు చేసి నిందితులు ప్రయాణించిన మార్గాలలోని సిసి టివి ఫుటేజ్ లను పరిశిలించి వాటి ఆధారంగా ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి అట్టి కేసు లో నలుగురు నేరస్తులను పట్టుకోవడం జరిగింది. సిపి వివరాలు వెల్లడించడం జరిగింది.నిందితుల వివరాలు1. పటాలవత్ దాసు, తండ్రి పేరు, దస్రు ఏ దశరథ్, వయస్సు.26 సంవత్సరాలు, కులం. ఎస్ టి -లంబాడా, ఓ సీ సీ కార్ డ్రైవర్ ఆర్/ఓ భరత్ నగర్ అత్తాపూర్ హైదరాబాద్. స్వంత గ్రామం : సీ-568, గోరిగడ్డతండా, చిన్నరేవెల్లి బాలానగర్ మండలం,తిరుమల్ నగర్, మహబూబ్ నగర్.2. జోగు ఏ పోతలు శివ, తండ్రి పేరు, లేట్ దుర్గయ్య, వయస్సు. 25 సంవత్సరాలు, కులం. బీసీ-తెనుగు, ఓ సి సి కారు డ్రైవర్ ఆర్/ఓ కిషన్ బాగ్, పిల్లర్ నెం.143 దగ్గర అత్తాపూర్ హైదరాబాద్. . స్వంత గ్రామం : హౌస్ నెంబర్.6-11-131, న్యూ బలహీన వర్గాల కాలనీ శివరాంపల్లి కే.వీ. రంగారెడ్డి, హైదరాబాద్.3. ముప్పూరు రాజు, తండ్రి పేరు,నాగయ్య, వయస్సు.24 సంవత్సరాలు, కులం. ఎస్ సి - మాదిగ, ఓ సి సి, ప్రైవేట్ ఉద్యోగం ఆర్/ఓ శివరాంపల్లి కె.వి.రంగారెడ్డి, హైదరాబాద్,స్వంత గ్రామం : హౌస్ నెంబర్.4-122, వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగళ్ల గ్రామం4. పండుగ రాజు, తండ్రి పేరు. అశోక్, వయస్సు.22 సంవత్సరాలు, కులం. ఎస్ సి-మేథార్, ఓ సీ సీ జొమాటో ఆర్/ఓ , హౌస్. నం. 1-4-2/1లో డెలివరీ బాయ్, కన్నాల బస్తీ, బెల్లంపల్లి, ఆర్/ఓ హౌస్ నెంబర్.4-6-90/1, రాంబాగ్ అత్తాపూర్ కే . వీ.రంగారెడ్డి, సంగారెడ్డి మండలం బాదల్‌గావ్ గ్రామం .పట్లవాత్ దాసు అనే వ్యక్తి గతంలో ఫిర్యాది అయిన బిపిన్ కుమార్, హైదరాబద్ అనే వ్యాపారి వద్ద కార్ డ్రైవర్ గ పని చేసినాడు,అదే సమయంలో వారు కలెక్షన్ కోసం ఎక్కడెక్కడికి వెళ్తారు, డబ్బులు పెద్ద మొత్తం లో కలెక్షన్ చేస్తరు, అనే విషయం తెలిసి డబ్బు దొంగలించి జీవితం లో త్వరగా స్థిర పడొచ్చు అనే దురుద్దేశ్యం తో తను డ్రైవర్ గా పని మానేసే ముందు పైన తెలిపిన కార్ యొక్క కీ యొక్క నకిలీ ని తయారు చేసుకుని, తనకు స్నేహితులైన మిగిలిన జోగు ఏ పోటలు శివ, ముప్పురు శివ మరియు పండుగ రాజు, ల తో కలిసి తేది 16.08.2024 నాడు కార్ హైదరాబాద్ నుండి బయలు దేరింది తెలుసుకుని అదే రోజు రాత్రి మంచిర్యాల లో కలెక్షన్ కి వచ్చిన వారు తరచు బస చేసే లాడ్జి కి దగ్గరలో గుడిలో రాత్రి కి ఉండి ,తెల్లవారు, ఇద్దరిద్దరుగా.. రెండు బైక్ లలో విడిపోయి డబ్బులున్న కార్ ను వెంబడిస్తూ.. బెల్లంపల్లి లో టిఫిన్ సెంటర్ ముందు నిలిపి ఉంచగా శివ మరియు దాసు లు బైక్ పై హెల్మెట్ , మాస్క్ ధరించి వచ్చి, వారివద్ద ఉన్న నకిలీ కీ ని ఉపయోగించి కార్లోంచి కలెక్షన్ డబ్బులున్న బ్యాగ్ ని దొంగలించుకుని పోయినారు.తరువాత వారు పాత బెల్లంపల్లి శివార్లలో గల అడవిలో తలదాచుకుని. ఈరోజు ఉదయం టిఫిన్ చేయడానికి మరియు పరిస్థితి ని బట్టి హైదరాబాద్ వెళ్ళిపోడానికి అని బెల్లంపల్లి కి వస్తుండగా, ప్రభుత్వ కళాశాల బెల్లంపల్లి బస్తి మూల వద్ద పోలీస్ వారు వాహనాల తనిఖి చేస్తుండగా డబ్బు బ్యాగులతో బైక్ ల పై వస్తు పట్టు బడ్డారు. పట్టు బడిన నలుగురు నిందితుల్లో దాసు అనే వ్యక్తి గతం లో ఓనర్ వద్ద డ్రైవర్ గా పనిచేసిన అనుభవం ఉన్నందున మిగిలిన ముగ్గురితో ప్లాన్ చేసికొని కార్ ని ఫాలో అయి దొంగతనం చెసినారు. స్వాదినం చేసుకొన్నా వాటి వివరాలు : 1. దాసు వద్ద నుండి 9 లక్షల రూపాయలు, సెల్ ఫోన్ 2. శివ వద్ద నుండి, 8 లక్షల రూపాయలు, సెల్ ఫోన్ ,1-బైక్ పల్సర్ ఎన్.ఎస్-200.3.ముప్పురు రాజు వద్ద నుండి,4,లక్షల రూపాయలు, సెల్ ఫోన్ ,1-బైక్ 4.పండుగ రాజు వద్ద నుండి,3,లక్షల రూపాయలు, సెల్ ఫోన్.మొత్తంగా నలుగురి వద్ద నుండి చోరి సొత్తు,24 లక్షల రూపాయలు, 2 బైకులు మరియు 4,సెల్ ఫోన్లనిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యెయవహరించిన ల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, కానిస్టేబుల్ ఐ.మల్లేశం, మంచిర్యాల సిసిఎస్ కానిస్టేబుల్స్ సతీష్ మరియు శ్రీనివాస్ ను సిపి, క్యాష్ రివార్డ్ అందజేసి అభినందించారు.

అన్నా చెల్లెలు అనుబంధం, అనురాగాలను తెలిపే ప్రత్యేక పండగ రక్షాబంధన్

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
- అందరికీ రక్షా భందన్ శుభాకాంక్షలు.
- ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఉపయోగించాలి.

ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలసదనం బాలలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక రక్షాబంధన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.పాల్గొన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలలు కలెక్టర్ గారికి ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అనే శీర్షికతో ఉన్నటువంటి రాఖీలను కట్టడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశమంతటా అన్నా చెల్లెలు అందరూ అత్యంత ప్రేమ ఆప్యాయతలతో జరుపుకునేటటువంటి గొప్ప పండగ రక్షాబంధన్ అని ఈ రక్షాబంధన్ సందర్భంగా బాలలందరూ బంగారు భవిష్యత్తును కలిగి ఉండాలని, చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశీర్వదించడం జరిగింది. ప్రభుత్వం బాలల కొరకు అనేక రకాలైనటువంటి రెసిడెన్షియల్ ఇతర హాస్టల్ లను ఏర్పాటు చేయడం జరిగిందని బాలల చదువుకు అత్యున్నత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని, దీనిని బాలలందరూ సద్వినియోగం చేసుకొని మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి ఉపయోగపడుతుంది.ఇది కొంతవరకు ప్లాస్టిక్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. మనం రోజూ వాడే ప్లాస్టిక్‌తో చాలా హానికరమైన ప్రభావాలు వున్నాయి. ఇవి నీటి వనరులలో వ్యర్థాలుగా వెళ్లి, జంతువులు తినీడం, జంతువుల మరణాన్ని కలిగిస్తాయి. జల జీవులకు సమస్యాత్మకం మారాయి. స్వచ్ఛమైన గాలితో ఇక్కడ అటవీ ప్రాంతంలో ఉండటం శుభపరిణామం, ప్రకృతిని కూడా రక్షించడానికి ప్రతి ఒక్కరూ సహజ ఉత్పత్తులను ఉపయోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జేఎం స్వర్ణలత లేనిన, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, బాలసదనం సూపరిండెంట్ సుమతి మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు బాలసదనం బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రియారిటి ఇవ్వండి

జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.
- ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ.

ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. తొ కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగావివిధ కార్యాలయాలకు సంబంధించిన 05 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య,డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

- సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలి
- ముఖ్యఅతిథిగా డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌లి

మంగపేట ఆగస్టు 19 (నిజం న్యూస్)సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండి యువత, మహిళలకు స్వయం ఉపాధి పొందేలా కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని భారాస నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఏర్పాటు జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.యువత,మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వారిని స్వశక్తితో ఎదిగేలా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందేలా చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై స్పందించి, పరిష్కరించాలన్నారు. ట్రస్ట్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టి కుల, మతాలు,పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందించాలని కోరారు.రాబోయే కాలంలో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అంతకుముందు ఆర్టీసీ బస్టాండ్ వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వికలాంగుడైన బాలుకు ట్రై మోటార్ సైకిల్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారాస రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి, సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గట్టమ్మ ఆలయ సందర్శన డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భారాస నాయకులు, ఆదివాసీ నాయకపోడ్ పూజారులు వారి సంస్కృతి, సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు.

పోతుగల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

ముస్తాబాద్, ఆగస్ట్19, (నిజం చెపుతాం) ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్న ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జిల్లాల మల్లేష్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడం జరిగింది. పోతుగల్ గ్రామంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను స్థానిక నాయకులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్ది గారి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమేని రాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, జంగరాజు, అంజయ్య, దుర్గయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

వేములవాడ, ఆగస్టు19,(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కుటుంబ సమేతంగా సోమవారం రోజున రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు రాజన్ బాబు కలెక్టర్ కుటుంబానికి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు.

సీఐ బానోత్ కాశీరామ్ కు రామన్న పరామర్శ

మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 19 (నిజం న్యూస్) గూడూరు మండలంలోని ఏపూరు గ్రామంలోని టేకుల తండాకు చెందిన సీఐ బానోతు కాశీరామ్ ను తెలంగాణ ఉద్యమ నేత, నవ తెలంగాణ విద్యార్థి సంఘం(ఎన్టీవీఎస్?) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్? పరామర్శించారు. ఇదే మండలంలోని పడమటి తండాకు చెందిన కాశీరామ్? మామ అజ్జీరరాజు ఆదివారం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రామన్ననాయక్? సోమవారం పడమటి తండాలో సీఐ కాశీరామ్? మరియు వారి కుటుంబా సబ్యులను పరామర్శి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామన్న నాయక్? వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు కాయితోజు దేవేంద్ర చారి, భూక్య బిక్కు నాయక్ తదితరులు ఉన్నారు.

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి రాఖీ కట్టిన మహిళా సోదరీమణులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19,(నిజం న్యూస్)రక్షాబంధన్ సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ రాఖీ కట్టడం జరిగింది. అలాగే ఉప్పల్ నియోజకవర్గం మహిళ సోదరీమణులు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారసా నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

వెలకట్టలేనివి అక్క చెల్లెల ప్రేమానురాగాలు

- దేవరకథ కాంగ్రెస్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 19 (నిజం న్యూస్): అన్నాచెల్లెళ్ల అనుబంధాలకు ప్రతీకగా రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి రాఖీ కట్టి అక్క అన్నా చెల్లెలు ప్రేమలను చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనుకూలంగా తల్లిదండ్రుల బంధాలు బాంధవ్యాలు పెంపొందించే విధంగా రాఖీ పండుగ వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వెలకట్టలేని అక్క చెల్లెల్ల ప్రేమానురాగాలు అన్నదమ్ములపై రాఖీ పౌర్ణమి రోజున తెలియజేయడం.. అందుకు అన్నదమ్ములు సోదరీమణులకు మీ జీవితాలకు కొండంత అండగా నిలుస్తామని ధైర్యాన్ని ఇస్తున్నామని తెలియజేయడం మహిళలకు భరోసాకంగా నిలుస్తుంది అన్నారు. అనంతరం మంత్రి సీతక్కతో ఆశీర్వచనాలు తీసుకొని నియోజకవర్గ సోదర సోదరీమణులకు ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

నల్ల బ్యాడ్జీలతో మౌన నిరసన

టేకులపల్లి ఆగష్టు 19 (నిజం చెబుతాం న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నందు నల్ల బ్యాడ్జీలతో మౌన నిరసన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ పాల్గొని మాట్లాడుతూ కలకత్తాలో జరిగిన అమానవియ సంఘటనను ఖండిస్తూ అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం జరిగింది. జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి కిరాతముగా హత్య చేయడాన్ని భాగస్వాములను దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ వీరన్న. ఇస్లావత్ రవీందర్. తేజావత్ శ్యాం. కే సతీష్. జి యువరాజు జి సోనీ. జె బిచ్చలి. జి అవంతిక. జె అక్షిత ప్రియ తదితరులు పాల్గొన్నారు

అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ

భద్రాచలం ఆగస్టు 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రక్షాబంధన్ వేడుకలనుభద్రాచలంపట్టణంలోఘనంగాజరుపుకున్నారు సోదరుడు సంతోషంగా ఉండాలని సోదరి రాఖీ కడుతుంది. సోదరికి రక్షగా ఉంటానని సోదరుడు వాగ్దానం చేస్తాడు.అన్నా చెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖి పండుగని భద్రాచలం నిజం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు తెలిపారు. రాఖి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నా, చెల్లెలు, ఆశీస్సులతోరాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా, చెల్లెలు ప్రేమానురాగాలతో, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారని తెలిపారు. నాకు నీవు రక్ష ,నీకు నేను రక్ష , ఇద్దరము కలిసి దేశానికి రక్ష, అనే సోదరీ, సోదరా భావంతో రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

గ్రామాలలో వైద్య శిబిరాలు

టేకులపల్లి ఆగష్టు 19(నిజం చెబుతాం న్యూస్) సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తో కలిసి సోమవారం రోజు టేకులపల్లి మండలంలోని పెట్రాంచలక, కొత్త తండా, కిష్టారం, తొమ్మిదవ మైల్ తండా, రాంపురం, గంగారం, దుబ్బ తండా, బొమ్మనపల్లి, మంగలి తండా, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించడం జరిగింది ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించి మందులు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం గ్రామాలలో నిలువ నీటిని పారబోయించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా జీవించాలంటే ప్రతీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం అవసరమని వ్యాధుల బారిన పడిన తర్వాత బాధపడే కంటే అవి రాకుండా అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విధిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అదే సమయంలో ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని వారానికి రెండు సార్లు డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని దోమ కుట్టడం ద్వారా వచ్చే గున్యా జ్వరాలు ఇప్పుడు అధికంగా నమోదవుతున్నాయి కాబట్టి దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా చూసుకోవాలని గాలి ద్వారా వ్యాపించే వైరల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జలుబు దగ్గు జ్వరాలు ఉన్నవారు కుటుంబ సభ్యులకు మరియు ఇతరులకు వ్యాపించకుండా మాస్కులు ధరించాలని, అలాగే ఈ సీజన్లో కలుషితమైన నీటి ద్వారా మరియు కలుషితమైన ఆహారాలు భుజించడం ద్వారా టైఫాయిడ్ కామెర్లు వాంతులు విరోచనాలు ప్రభలుతాయి కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో బహిరంగ ప్రదేశాలలోని అపరిశుభ్రమైన ఆహార పదార్థాలు నీరు తీసుకోవద్దని వైద్య సిబ్బంది ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు ఈరోజు ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాలలో వైద్యాధికారి డాక్టర్ దినేష్ గారితో పాటు ఆరోగ్య విస్తరణాధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్సు చంద్రకళ,సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ నాగుబండి వెంకటేశ్వర్లు, హెల్త్ విజిటర్ కౌసల్య, దనసరి రాంబాబు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ శైలజ హారిక ఇంద్రజ ధరణి ఏఎన్ఎంలు వీరభద్రమ్మ,స్వప్న, వెంకటరమణ, సైదమ్మ, మానస కళావతి అనసూర్య, లక్ష్మిబాయి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

కరకగూడెం ఆగష్టు 19 (నిజం న్యూస్):కరకగూడెం మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కరకగూడెం మండలంలోని రాళ్ళ వాగు పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుణగంటి సారయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత కరకగూడెం మండలంలో ఫోటో గ్రాఫర్ లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి వాగు బోయిన సాంబశివరావు ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ జెండాను జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మండలంలో ఫొటో గ్రాఫర్ గా పనిచేస్తూ మరణించిన ముంజాల ప్రవీణ్ కుమార్ కుమార్తెల చదువుకోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ లను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఫోటో గ్రాఫర్ లు లక్షల రూపాయలు ఖర్చు చేసి కెమెరాలు కొనుగోలు చేసి, వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన ఫోటో గ్రాఫర్ లకు సబ్సిడీ పై కెమెరాలు అందించాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలో నిరుపేద ఫోటో గ్రాఫర్ లకు ఇందిర్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం నుంచి ఫోటోగ్రాఫర్ లకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాగు బోయిన సాంబశివరావు, కోశాధికారి సతీష్, జిల్లా కమిటీ సభ్యులు రావుల రవి, పూజా కృష్ణ, వెంకటనారాయణ , మాజీ అధ్యక్షులు గుమ్మడివెల్లి ప్రసాద్, సిరి శెట్టి రంజిత్, సాయి, ప్రకాష్, మొహంత్, సువాస్, వెంకటేశ్వర్లు రెండు మండలాల ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

భద్రాచలం ఆగస్టు 19 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. దిశా కమిటీ సభ్యులు భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు డివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారు జిల్లా వ్యాప్తంగా దిశ ఆధ్వర్యంలో రక్షబంధన్ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దేశంలో యువతులపై రోజురోజుకీ పెరిగిపోతున్న లైంగిక దాడులను నిరసిస్తూ ప్రతి యువతిని ప్రతి ఒక్కరు సోదరిగా భావించాలని ఈ రక్షాబంధన్ సందర్భంగా దిశ పిలుపునిస్తుందని అన్నారు. కలకత్తా లో జరిగిన వైద్య విద్యార్థిని హత్యకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనల సమయంలో మాకు అండగా ఉండండి ఆడపిల్లలను రక్షించండి అంటూ దేశవ్యాప్తంగా యువతులు రాఖీలు కట్టి తమ ఆవేదనలను తెలియజేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దిశా ప్రొటెక్షన్ రిపేర్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వయం శక్తితో జీవనం సాగిస్తున్న ఆదివాసీలు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

- ట్రైబల్ మ్యూజియం పరిశీలన

భద్రాచలం ఆగస్టు 19 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మారుమూల దట్టమైన అటవీ ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించిన పాత తరం ఆదివాసి గిరిజన కుటుంబాలు ఎవరి దయాదాక్షిన్యాల వల్ల జీవించలేదని, వారి యొక్క కాయ కష్టాన్నినమ్ముకునిసంస్కృతిసాంప్రదాయాలు.ఆచార వ్యవహారాలు కాపాడుకుంటూ జొన్న, గటక, రాగి సంగటి వంటి ఆహారం తీసుకొని దేహంలో శక్తిని కూడగట్టుకొని వంద సంవత్సరాల పైనే జీవించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైనింగ్ ఇన్స్టిట్యూషన్ అహ్మదాబాద్ నుండి వచ్చిన ప్రొఫెసర్ మను మరియు సంకల్ప బృందంతో ఆయనసందర్శించి,మ్యూజియంలోని పాతతరం సంబంధించిన ప్రతి వస్తువుకు సంబంధించిన అంశము గిరిజనులు వాడిన వస్తువుల యొక్క విధానమువారికి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని జీవన విధానాలు.సాంస్కృతిసాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చాలా భిన్నంగా ఉంటాయని, ఆదివాసి గిరిజన గ్రామాలలో ఏ కార్యం తలపెట్టిన తప్పనిసరిగా పూజా కార్యక్రమాలు ఊరంతా కలిసి చేస్తారని ఆయన వారికి వివరించారు. ఇప్పటికీ కొన్ని ఆదివాసి గిరిజన గ్రామాలలో పాత తరం గిరిజన కుటుంబాలు వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ నేటి తరానికి మార్గదర్శకులుగా నిలుస్తూగిరిజనులసంస్కృతిసాంప్రదాయాలుఅంతరించిపోకుండాకాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.అనంతరంమ్యూజియంలో పొందుపరిచిన కళాకృతులను బృందం సభ్యులతో కలిసి పరిశీలించి నాయక పోడ్ , కోయతెగ కళాకారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.ట్రైబల్.మ్యూజియమునుఅభివృద్ధిపరచాలంటేమ్యూజియంలోని కళాకృతులు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ఉండాలని అన్నారు. మనలో ఉన్న కళను వేరే వారు గుర్తించాలంటే మనం తయారు చేసిన వస్తువులను టూరిస్టులు ఆకర్షించే విధంగా ఉండి, పది కాలాలపాటు మన్నికంగా ఉండేలా తయారు చేయాలని అన్నారు. త్వరలో ఇక్కడ ఉన్న వివిధ కళా రూపాలు తయారు చేస్తున్న కళాకారులను హైదరాబాదుకి పంపి పెద్ద పెద్ద మాల్స్ లలో ఉండే కళలకు సంబంధించిన వస్తువుల గురించి మెలకువలు తెలుసుకునే విధంగా అవగాహన కల్పిస్తామని, మీరు తయారు చేసే వస్తువులు కోయ బొమ్మలే కాకుండా ఇంటికి పనికి వచ్చే ప్రతి వస్తువును శాస్త్రీయ పరంగా తయారు చేసి అమ్మకాలు జరిపేలా చూస్తామని, మ్యూజియం చూడ్డానికి వచ్చే ప్రతి ఒక్కరు ఆదివాసి వంటకాలు తయారు చేసి ఆదివాసి వంటకాలు రుచి చూసి, ఈ కళాకృతులకు సంబంధించిన ప్రతి వస్తువును ఆర్డర్ తీసుకొని వారికి నెలలో అందించినప్పుడే మీ కళలపై వచ్చిన వారికి నమ్మకం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో అశోక్ కుమార్, ఆర్ ఐ నరసింహారావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

జీవన్ హాస్పిటల్నీ సీజ్ చేయాలి

-డాక్టర్ సర్టిఫికెట్ ని రద్దు చేయాలి.

- సంబంధిత మహిళకు న్యాయం చేయాలి

- ఐ టి డి ఏ పిఓ చర్యలు తీసుకుంటానని హామీ.

- సిపిఐ ఎంఐమాస్ లైన్ పార్టీ డిమాండ్

భద్రాచలం ఆగస్టు 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత కొన్ని రోజుల కిందట భద్రాచలం బ్రిడ్జి కింద మగ శిశువు పడేసిన సంఘటన తెలిసిన విషయమే ఆ ఘటనపై నిన్న బాధితురాలు మీడియా ముందుకు వచ్చి నాకు న్యాయం చేయాలని కోరుకున్న సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీసులో సమావేశానికి దాసరి సాయి పాల్గొని మాట్లాడుతూభద్రాచలం పట్టణంలో జీవన హాస్పటల్లో గత నాలుగు నెలల కిందట తల్లికి తెలియకుండా బిడ్డని రెండు లక్షల రూపాయలకి విక్రయం చేసిందని పత్రిక కథనులలో ప్రజాసంఘాలు ఘటనపై స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వైద్యశాఖ అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. అదే హాస్పిటల్లో డెలివరీ కోసం వచ్చిన మహిళలకు కడుపు కోతె మిగిలింది.చర్ల వెంకటాపురం మండలాలను నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్యం అందక బిడ్డలు చనిపోయిన ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా వారికి సచ్చిన రీతిలో ఎంక్వయిరీ చేసుకుని చేతులు దులుపుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ ఆసుపత్రిలోఅబార్షన్.చేయించాలన్న ప్రభుత్వ చట్టాలని తుంగలో తొక్కి దొడ్డి మార్గంలో డబ్బులు సంపాదించడానికి ఆ మార్గాన్ని ఎంచుకొని స్త్రీలకు కడుపు కోతని మిగిలిస్తున్నారని ఆయన అన్నారు.బాధితురాలి వివరణ.ఈనెల ఆగస్టు 12వ తేదీన బ్రిడ్జి కింద ఉన్న మగ శిశువు ఎవరిదని తెలుసుకునే సమయంలో ఆ బిడ్డ నా బిడ్డ అని నిన్న మీడియాముందుకు వచ్చినది.నేను గత రెండు సంవత్సరాల నుండి చింతూరు గ్రామానికి చెందిన కారం సిద్దు అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాము ఆ క్రమంలో నేను గర్భం దాల్చగా సిద్దు తల్లిదండ్రులు మణుగూరు లో ఉన్న వాళ్ళ అత్తయ్య అందరూ కలిసి నన్ను అబార్షన్ చేయించుకోవాలని ఇబ్బంది పెట్టినారు భద్రాచలం జీవన ఆసుపత్రికి తీసుకొని వచ్చి నేను స్పృహ లేకుండా ఉన్న సమయంలో అభాసం చేసి నా శిశువుని గోదావరి బ్రిడ్జి కింద పడేశారని మీడియాలోని నేను చూసిన తర్వాత ఆ బిడ్డ నా బిడ్డ అని మా అక్క చెప్పినది. నా బిడ్డ కోసం నిన్న మీడియా ముందుకు వచ్చానని నన్ను మోసం చేసిన డాక్టర్ సిద్దు కుటుంబ సభ్యులు అందరిపై కేసు నమోదు చేయాలని నాకు న్యాయం చేయాలని. ఆమె కోరినది. ఆయన అన్నారు.ఈ విషయాలపై సమగ్ర విచారణ చేసి గతంలో జరిగిన విషయాలను దృష్టిలో పెట్టుకొని 12వ తేదీన జరిగిన సంఘటన పై పూర్తి విచారణ చేసి వైద్యశాఖ అధికారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ స్పందించి హాస్పటల్ ని సీజ్ చేయాలని డాక్టర్ సర్టిఫికెట్ ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్పందించిన ఐటీడీఏ పీవో కీధన్యవాదాలుతెలియజేస్తున్నాము రెండు రోజుల్లో సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ విషయాలన్నింటిపై చర్యలు తీసుకోవాలని లేని ఎడల సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో హాస్పటల్ ముందు ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వ అధికారులను ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు. మునిగేలా శివ ప్రశాంత్,కొండా చరణ్, బుర్ర నారాయణ, మల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో సంవత్సరాల చిరకాల కోరికను నెరవేర్చిన డిప్యూటీ సీఎం మల్లు

బోనకల్ ,ఆగస్టు 19. నిజం చెపుతాం. బోనకల్ మండల పరిధిలో గోవిందాపురం (ఏ) గ్రామం నుండి తాళ్ళచెరువు మీదుగా మోటమర్రి గ్రామానికి బీటీ రోడ్డు సుమారు నాలుగు కోట్ల ఇరువై లక్షల పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది. గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు రహదారి సౌకర్యం లేక ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, గోవిందాపురం ఏ గ్రామానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి మొత్తం రహదారులకి సుమారు ఏడు కోట్లు మంజూరు చేసిన. భట్టి విక్రమార్క కి గ్రామ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసి సంతోషాన్ని వ్యక్తం చేసినారు. అదేవిధంగా పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కి మండల పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు కి మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు కి కర్నాటి కోటి కి మాజీ ఎంపీటీసీ పారా శ్రీదేవి కి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాగం పాపారావు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు . మాజీ సర్పంచులు భాగం శ్రీనివాసరావు . గండమల చుక్క రావు . గండమల రాయప్ప కావూరి జనార్దన్ రావు . వడ్డెబోయిన నాగేశ్వరరావు. డిఈ జీవీ నరసింహారావు. కాంట్రాక్టర్ అనపర్తి సీతయ్య . వర్క్ ఇన్స్పెక్టర్. గ్రామస్తులు పాల్గొన్నారు

రైతు రుణమాఫీ పై అన్ని మండలాల్లో ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాచలం ఆగస్టు 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:రాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగాప్రవేశపెట్టిన రైతు రుణమాఫీకార్యక్రమంలోభాగంగా112-2018నుండి ఆగస్టు15 2024 వరకు రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారిలో రుణమాఫీ కానీవారుదరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలోని 23 మండలాల్లో వ్యవసాయ అధికారులు%ూ.ా%మంగళవారం20-08-2024 నుండి 30-08- 2024 వరకు రైతు రుణమాఫీ పై ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రైతురుణమాఫీ కానీ రైతులందరూ తమ తమ మండలాల్లోని వ్యవసాయ అధికారులను%ూ.ా% కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి అని తెలిపారు.జిల్లాలోని అర్హత కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చెల్లిస్తుందని. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు కల్పించిన ఈ సదావకాశాన్నిఅర్హులైన రైతులందరూసద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏదేని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ సంబంధిత పోర్టల్ లో ఆన్లైన్ చేస్తామని తెలిపారు.జిల్లాలోని 23 మండలాల వ్యవసాయ అధికారుల పేర్లు మరియు ఫోన్ నెంబర్లు కింద పొందుపరచడం జరిగింది.

రక్త బంధన్ ప్రతీక..రాఖీ పౌర్ణమి వేడుకలు

చర్ల ఆగస్టు 19 (నిజం న్యూస్) రక్త బంధన్ ప్రతీక రాఖీ పౌర్ణమి వేడుకలు అన్న చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు సుదూర ప్రాంతాల నుంచి తమ తోబుట్టువులకు రాఖీని కట్టేందుకు వేడుకలకు హాజరయ్యారు. తమ సోదరుల చేతికి రాఖీని కట్టి తినిపించి ఆశీస్సులను పొందారు తోబుట్టువులకు వారికి తోచింది కానుకగా ఆనవాయితీ. యువతులపై రోజురోజుకు పెరిగిపోతున్న లైంగిక దాడులను నిరసిస్తూ ప్రతి యువతిని ప్రతి ఒక్కరు సోదరిగా భావించాలని. రక్త బంధన్ పిలుపునిస్తోంది.

వైద్య ఆరోగ్య శిబిరం

పెనుబల్లి : ఆగస్టు 19 (నిజం న్యూస్)మండలం లో ప్రజలు జ్వరం, డెంగ్యూ ల బారిన పడుతున్న కారణం తో లంకాసాగర్ పి హెచ్ సి ఆధ్వర్యంలో సోమవారం వి యం బంజర్ లోని కోమలి స్వీట్ రోడ్డు సమీపంలో ప్రాథమికఆరోగ్య వైద్య అధికారి సి హెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.మురికి గుంటలలో యాంటీ లార్వా ఆపరేషన్ కొరకు నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ వెయ్యటం జరిగినది పెనుబల్లి. ముత్యాలమ్మ గుడి రోడ్డు సమీపంలో..యన్ యస్ 1 డెంగ్యూ .. పాజిటివ్ వచ్చిన గృహాన్ని సందర్శించి వారి చుట్టుపక్కల ఫీవర్ సర్వే చేపించి... రక్త నమూనాలనుస్వీకరించి..ల్యాబ్ కు పంపటం జరిగింది..యాబై గృహాలకుదోమలమందు.పిచికారి .చెయ్యటంజరిగింది.కార్యక్రమంలో డాక్టర్.. చింతా కిరణ్,ఆరోగ్య సూపర్వేజరు,నాగేశ్వరరావు పొట్టమ్మ సిబ్బంది అలేఖ్య నాగమణి కవిత...కరిముల్లా రవికుమార్ ఏఎన్ఎం కుమారి ఆశాలు తదితరులు పంచాయతీసెక్రెటరీ ..సిబ్బంది పాల్గొన్నారు

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ మధుమోహన్

మహేశ్వరం, ఆగస్టు 19 నిజం, న్యూస్ ప్రతినిధి: సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కంటేకార్ మధుమోహన్ అన్నారు. సోమవారం రూపాయలు రెండు లక్షల నిధులతో సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి వేస్తున్న రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ నిధులతో భక్తుల రద్దీ కనుగుణంగా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈ యాదయ్య, ఏఈ భార్గవ్ రెడ్డి జమాల్పూర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రావిర్యాలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాక

- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.

మహేశ్వరం, ఆగస్టు 19 నిజం, న్యూస్ ప్రతినిధి:నేడు రావిరాలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రానున్నారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రావిరాలలో జరిగే సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ట్రాఫిక్ ఇతర ఏర్పాట్ల గురించి అధికారులతో ఆయన చర్చించారు. నేడు సాయంత్రం నాలుగు గంటలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రానున్నారని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను తన కార్యాలయ సిబ్బందితో ఆయన నిరంతరంగా పర్యవేక్షిస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ యొక్క కార్యక్రమానికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించండి

- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి.

మహేశ్వరం, ఆగస్టు 19 నిజం, న్యూస్ ప్రతినిధి:మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాలను నేడు ప్రతి వాడలో, బస్తీలలో పట్టణాలలో, మండలాలలో ఘనంగా నిర్వహించుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశ చరిత్రను, మన గతిని కంప్యూటర్ యుగానికి మార్చిన మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో రాజకీయాలకతీతంగా పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

అధికారం అండతో అనుమతులు లేకున్న అక్రమ వెంచర్ ఏర్పాటు

మాడ్గుల ఆగస్టు 19 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సాగర్ హైవేకు ఆనుకొని సర్వే నెంబరు 42, 43,44 లలో సుమారు 10 ఎకరాలలో సగం సగం అనుమతులతో వెంచర్ నిర్మానం చేసి సంవత్సరం గడుస్తున్న గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10 శాతం భూమి రిజిస్ట్రేషన్ చేయకుండ 15 శాతం భూమి మార్టిగేజ్ చేయకుండ వెంచర్ నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు వెంచర్ లో నీటి వసతి,విద్యుత్ సౌకర్యం,భూగర్భ మురుగునీటి కాలువ నిర్మాణం,గ్రామం పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేసిన 10 శాతం భూమిలో ఉద్యానవనం తదితర సౌకర్యాలు కల్పించి వెంచర్ లోని ప్లాట్లు అమ్మవలసి ఉంటుంది.కానీ వెంచర్ నిర్వాహకులు ఆ నిబంధనలు ఏమీ పాటించకుండ వెంచర్ లో అందమైన ప్లెక్సీలు ఏర్పాటు చేసి హైదరాబాదులో ఉండే దూర ప్రాంతాలకు చెందిన అమాయక ప్రజలను తీసుకొచ్చి గజానికి15 వేల నుండి 20వేల వరకు అమ్ముతున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారం అండతో దేవరకొండ నియోజకవర్గనికి చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ అరుణోదయ ఇన్ఫ్రా గ్రూప్ పేరుతో భారీ ఎత్తున ప్లెక్సీలు వెంచర్ చుట్టూ భారీగా జెండాలు ఏర్పాటు చేసినట్టు వెలుగులోకి రాగా ఈ విషయంపై స్థానిక విలేకరులు మాడ్గుల ఎంపిఓ వేజన్న ను వివరణ కోరగా గ్రామ కార్యదర్శి ద్వారా వెంచర్ నిర్వాహకులకు నోటీసులు అందజేశాము. నోటీసులు అందజేసి నెలలు గడుస్తున్న వెంచర్ యజమాన్యం స్పందించడం లేదని ఎంపీఓ వేజన్న పేర్కొన్నారు. ఏదేమైనాప్పటికీ రెండు మూడు రోజుల్లో వెంచర్ చుట్టూ ఉన్న జెండాలను తొలగిస్తామని తెలిపారు.ఇకపై మాడ్గుల మండలంలో మతులు లేకుండ వెంచర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వెంచర్ కి సమీపంలో ఉన్న గుట్టను సైతం చదును చేసి అండర్ డ్రైనేజీ పనులు చేస్తు చుట్టు ప్రహరీ గోడ నిర్మించారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై జిల్లా సంబంధిత అధికారులు స్పందిస్తే గాని వెంచర్ లో జరిగే అక్రమాలను అడ్డుకోగలుగుతారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

అసైన్డ్ భూమి నీ రిజిస్ట్రేషన్ చేసేశారు..

- అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్ సాధ్యమా..
- రెవెన్యూ శాఖ అధికారుల మౌనానికి గల కారణం..
- పేదలను కొట్టి పెద్దలకు పంచిన చందంగా..

సంగారెడ్డి ఆగస్టు 19 (నిజం చెపుతాం)రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు రెవెన్యో అధికారుల తీరు తయారయ్యింది. ఇది అసైన్డ్ భూమి దీనిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు విచారణ జరిపి ఆ భూములను కాపాడండి అంటూ సంబంధిత గ్రామస్తులు లబోదిబోమంటున్నా రెవెన్యో అధికారులు ఏ కోశానా స్పందించిన పాపాన పోవడం లేదు. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధి సర్వే నంబర్ 369/రు/1/1, 369/రు/1/2, 369//రు/2 లో అసైన్డ్ భూమి ఉంది. అయితే ఈ భూమిని ఓ నిర్మాణ సంస్థ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ భూమికి సంబంధించి అన్ని రకాల దస్త్రాలను సిద్ధం చేయించుకున్నారు. కోట్ల విలువైన ఈ ప్రభుత్వ అసైన్డ్ భూమి అని దీనిని రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యపడదని ఏ పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేశారో పూర్తి విచారణ జరపాలని అనేక సార్లు పటాన్చెరు తాసిల్దార్ ను వేడుకున్నా స్పందించడం లేదని ఆ గ్రామ నాయకుడు మహమ్మద్ షఫీ ఆరోపిస్తున్నాడు. అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయాలంటే జిల్లా కలెక్టర్ స్థాయి నుండి నిరభ్యంతర పత్రాలు ఉండాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ కొందరు కిందిస్థాయి అధికారుల నుండి సబ్ రిజిస్ట్రార్ వరకు ఈ అక్రమ రిజిస్ట్రేషన్ తతంగం పూర్తి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే కోట్ల విలువైన ఈ అసైన్డ్ భూమి అన్యక్రాంతమైతే సంబంధిత శాఖ అధికారులు మౌనంగా ఎందుకు ఉన్నారో అర్థం కాని ప్రశ్న.. ఈ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై గతంలో షఫీ సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని ఆయన ఆరోపిస్తున్నారు. ఆ నిర్మాణ సంస్థకు అసైన్డ్ భూమి ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు.? సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

పేదలను కొట్టి పెద్దలకు పంచడమా..

ఓ సామాన్య మధ్యతరగతి జీవి తనకు ఇల్లు లేదు 100 గజాల ఇంటి స్థలం కేటాయించమని ప్రభుత్వ పెద్దల కాళ్ళ వేళ్ళ పడ్డా కనికరించని అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడే పెద్దలకు అసైన్డ్ భూములను అప్పనంగా అప్పజెప్పడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూమి దర్జాగా అన్యక్రాంతమై అందులో లేఔట్లకు సిద్ధమవుతున్నా ఆ యాజమాన్యానికి సంబంధిత శాఖ అధికారులు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం.? అసైన్డ్ భూములను అన్యక్రాంతం కాకుండా చూడడానికి అధికారులకు ఎందుకంత నిర్లక్ష్యం.? అర్థం కాని పరిస్థితి. ఇకనైనా ముత్తంగి గ్రామ పరిధిలోని అసైన్డ్ భూముల్లో కబ్జా తో పాగా వేసిన కబ్జాదారుల చెర నుండి ఆ భూములను కాపాడాల్సిన అవసరం ఎంతో ఉంది.

నీలం మధు ఇంట్లో రాఖీ పండుగ సంబరాలు..

- ప్రేమతో చెల్లెలు మధుప్రియ తనపై పాడిన పాట ఆవిష్కరించిన నీలం మధు.

పటాన్ చెరు ఆగస్టు 19(నిజం చెపుతాం)చిట్కుల్ లోని నీలం మధు నివాసంలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రముఖ గాయని మధుప్రియ నీలం మధుకు రాఖీ కట్టి శుభకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మధుప్రియ తనపై రేలరే ప్రసాద్ రచనలో పాడిన బహుజనులకు బలం-పేదోళ్ల బంధువే నీలం మదన్న పాట సీడీ ని మరియు వీడియో ను ఆవిష్కరించిన మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు,ఈ సందర్భంగా మధుప్రియ మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రతినిధిగా పేదోళ్ల బందువుగా రాజకీయాలలో ఉన్నత స్థానానికి నీలం మధు అన్న చేరుకోవాలని కోరుకుంటున్నట్టు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తనపై ప్రేమతో మధుప్రియ పాడిన పాట కు కృతజ్ఞతలు తెలియజేశారు.

యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సిఐ వెంకటేశ్వర్లు.

మహేశ్వరం, ఆగస్టు 19 నిజం, న్యూస్ ప్రతినిధి:సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మనసాన్ పల్లి చౌరస్తాలో డ్రగ్స్ నివారణ పై, డ్రంక్ అండ్ డ్రైవ్ పై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు ప్రజలకు డ్రగ్స్ పైన ఏమైనా అనుమానాలు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల యువత చెడు దారిలో వెళ్తుందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ వాహనాలు నడపాలని ఆయన సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా తగు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరెడ్డి యువత పాల్గొన్నారు.

నలుగురు డీజే నిర్వాహకులపై కేసు నమోదు

- డిజె సిట్టింగ్ లను ఉపేక్షించే ప్రసక్తే లేదు:ఎస్సై సుధాకర్:

తంగళ్లపల్లి, ఆగస్ట్19, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో నిన్న రాత్రి అనగా 18-08-2024 నాడు జిల్లెల, తంగళ్ళపల్లి గ్రామాల్లో అక్రమంగా డీజే సిట్టింగ్ లు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు తంగళ్ళపల్లి ఎస్సై డి. సుధాకర్, ఏఎస్సై చంద్రమౌళి, సిబ్బంది శ్రీనివాస్ లతో కలిసి జిల్లెల గ్రామినికి వెళ్లగా అక్కడ డీజే లను నిర్వహించి ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని కలిగేలా పెద్ద పెద్ద శబ్దాలతో డీజేలు నిర్వహిస్తున్న మూడు సౌండ్ సిస్టం లని సీజ్ చేయడం జరిగిందని, తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనిలో కూడా ప్రజల ప్రాణాలకు హాని కలిగేలా పెద్ద పెద్ద శబ్దాలతో డీజేలు నిర్వహించడంతో పాటు దారిపైన గుమిగూడి రాక పోకలకు అంతరాయం కలిగించి న్యూసెన్స్ చేసిన అట్టి డీజే సిస్టం లను సీజ్ చేసుకుని నలుగురు డీజే నిర్వాహకులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

13వ బీపీ మండల్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, 19 ఆగష్టు (నిజాం చెపుతాం) :- ఘనంగా బి.పి.మండల్ వారోత్సవాల వేడుకలు మండల్ కమీషన్ చైర్మన్ బి.పి.మండల్ వారోత్సవాల వేడుకల్లో భాగంగా పదముడవ రోజు చౌటుప్పల్ లో బి.సి.సంక్షేమ సంఘం నాయకులు గుండబోయిన అయోధ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జై బి.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల్ కమీషన్ రిపోర్ట్ ప్రకారం 40 పాయింట్లు అమలు పరచాలని అందుకోసం జీ.వో.లను వెంటనే విడుదల చేయాలని కేంద్రం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది . అలాగే బీసీ లకు లోకల్ బాడి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు . రాబోయే లోకల్ బాడి ఎన్నికలలో బి.సిలు కార్పొరేటర్, మేయర్, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి లుగా పోటీ చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం నాయకులు దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్ బీ సీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్మే సాయన్న ముదిరాజ్ , నక్క శ్రీనివాస్ యాదవ్, అడ్వకేట్ రమేష్ యాదవ్ , సర్వేష్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్, సంతోష్ యాదవ్ బీసీ సంఘాల నాయకులు ,అభిమానులు కార్యకర్తలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఫలహారం బండ్ల ఊరేగింపు పాల్గొన్న కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, 19 ఆగష్టు (నిజాం చెపుతాం) :- శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఓల్డ్ లింగంపల్లి విలేజ్ లోని హనుమాన్ టెంపుల్, గాంధీ బొమ్మ మరియు పలు బస్తీలలో బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలు ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది భక్తుల మధ్య కొనసాగిన ఈ ఊరేగింపులు కనుల పండువగా కొనసాగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ..బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నమని తెలియజేసారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో %బూఎణజ% గడ్డం రవి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, పాండు ముదిరాజ్, సురేష్, రేవంత్, హరీష్, ప్రణయ్, వెంకటేష్, రాకేష్, నవీన్, భరత్, సుశాంత్, మల్లేష్ నిర్వాహకులు, లింగంపల్లి విలేజ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

ఏవోగా శంకర్ లాల్ బాధ్యతల స్వీకరణ

చేవెళ్ల, ఆగస్టు 19 (నిజం న్యూస్): చేవెళ్ల మండల నూతన వ్యవసాయాధికారిగా శంకర్ లాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ దాదాపు ఏడున్నర సంవత్సరాలుగా పనిచేసిన తులసి పరిగిలోని సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ కు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో గద్వాలలో గత పదేళ్ల నుంచి ఏవోగా పనిచేసిన శంకర్ లాల్ బదిలీపై చేవెళ్లకు వచ్చారు. సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన శంకర్ లాల్ ను కార్యలయ సిబ్బంది, అలాగే మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాప్ ల యాజమానులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలదండతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏవో శంకర్ లాల్ మాట్లాడుతూ.. తాను అందరికీ అందుబాటులో ఉండి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి,ఆగష్టు 19, (నిజాం చెపుతాం):శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ ఆడపడుచులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని బలోపేతంచేసే రక్షా బంధన్ రాఖీ పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ అన్న చెల్లెలకు, అక్క తమ్ముళ్లకు, ప్రజలకు, ఆత్మీయ సోదర సోదరీమణులకు,రక్షా బంధన్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే గాంధీ రాఖి పండుగ సందర్భంగా మహిళ సోదరీమణులు ఎమ్మెల్యే గాంధీ నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టడం జరిగినది. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని ఆప్యాయత ను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవలన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు.. అక్కతమ్ముళ్ల , అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని, అన్నాతమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్ల వేళలా అండగా నిలబడుతారనే భరోసా భావన రాఖీ పండుగలో ఇమిడి ఉన్నదని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు, రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమణి, లక్ష్మీ, రాధాబాయి, పద్మ , జ్యోతి, షేక్ బీబీ , శోభ,లక్ష్మీ దేవి, లలితమ్మ, సుమలత ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పా సెంటర్ పై హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసుల దాడి....

శేరిలింగంపల్లి, 19 ఆగష్టు (నిజాం చెపుతాం) :- స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న స్పా నిర్వాహకులు పక్క సమాచారం తో స్పా సెంటర్ పై దాడి చేసిన పోలీసులు నలుగురు యువతులు,ముగ్గురు విటులను అదుపులోకి తీసుకున్న పోలీసులు పట్టుబడ్డ వారి నుండి నగదు,సెల్ ఫోన్ లు స్వాధీనం చందానగర్ పోలీసులకు కేసు ను అప్పగించిన హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న చందానగర్ పోలీసులు.